



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 11 డిసెంబర్ 2025 పేజీలు 8


# నేడే పోలింగ్..!


బ్యాలెట్ బాక్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా అధికార యంత్రాంగం
- ఒంటి గంట వరకు ఓటింగ్, 2 గంటల నుంచి కౌంటింగ్
- 168 సర్పంచ్ స్థానాల్లో 530 అభ్యర్థులు పోటీ
- 1,340 వార్డు స్థానాల్లో 3,379 అభ్యర్థులు బరిలో
- ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం, వీటిలో ఐదు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవం
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్, సీసీ కెమరాలు
- అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) :** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తొలి విడత ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. నేడు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుంది. రెండు గంటల నుంచి సాయంత్రం వరకు కౌటింగ్, ఫలితాలు వెల్లడించనున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ సెంటర్లలో వెబ్‌కాస్టిక్ నిర్వహిస్తున్నారు. స్టేజ్-1, స్టేజ్-2 ఆర్వోలు, పీవోలు, ఓపీవోలు కలుపుకుని 3,536 అవసరం ఉండగా 4,243 ఉన్నారు. 20 శాతం (707) రిజర్వ్‌లో ఉన్నారు.

తొలి విడతలో 174 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఆరు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 168 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 530 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. అలాగే 1,530 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 190 వార్డు స్థానాలు ఏకగ్రీవం మిగతా 1,340 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 3,379 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్, సీసీ కెమరాలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు

మిగతా 2లో


ఎన్నికల సమాగ్రిని సిద్ధం చేసుకుంటున్న సిబ్బంది

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన

## 17 మంది అధికారులు సస్పెండ్

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):** గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన 17 మంది అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం వికారాబాద్ జిల్లా, బషీరాబాద్ మండల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కుల్కచర్ల మండలానికి చెందిన పటేల్ చెరువు తండా ఎస్జిటి మానస, నీటూరు ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నసీం రెహనా, పెద్దేముల్ మండల ఎంపీపీఎస్‌కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అన్నపూర్ణ లకు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి

మిగతా 2లో

## జాతీయ రహదారుల పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ మను చౌదరి**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్,10):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. రోడ్డు విస్తరణలో ఎదురవుతున్న అడ్డంకులను తక్షణమే పరిష్కరించి పనుల పురోగతికి అంతరాయం లేకుండా చూడాలని ఆయన సూచించారు.బుధవారం కలెక్టరేట్ వీసీ హాలులో జాతీయ రహదారి నిర్మాణాలపై సమీక్ష సమావేశం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్‌హెచ్ఏఐ పీడీ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టుల ప్రగతి, సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో జాతీయ రహదారులు

మిగతా 2లో

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి

2లో



## ఫస్ట్ పేజ్ జిపి ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలి



**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):** వికారాబాద్ జిల్లాలో మొదటి విడతలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులను అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం

మిగతా 2లో



సూర్య
www.suryaa.com

గురువారం
11 డిసెంబర్ 2025

# మూడో విడత బరిలో 4,650 అభ్యర్థులు

- సర్పంచ్ స్థానాలకు 559, వార్డు స్థానాలకు 4091 అభ్యర్థులు
- 173 సర్పంచ్ స్థానాలకు 10 స్థానాలు ఏకగ్రీవం, 163 స్థానాలకు ఎన్నికలు
- 1590 వార్డు స్థానాలకు 142 స్థానాలు ఏకగ్రీవం, 1448 స్థానాలకు ఎన్నికలు
- ఆరు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవం, ఇవన్నీ తండ పంచాయతీలే

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 10) : మూడో విడతలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల లెక్క తేలింది. 295 మంది సర్పంచ్ అభ్యర్థులు, 618 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. 173 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 10 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 163 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందు కోసం 559 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే 1590 వార్డు స్థానాలకు 142 స్థానాలు ఏకగ్రీవం కాగా 1448 వార్డుస్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 4091 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈనెల 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు కౌంటింగ్, తుది ఫలితాలు వెల్లడి కానున్నాయి.

**ఆరు స్థానాలు... పాలక వర్గంతో పాటు ఏకగ్రీవం**

పది సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా అందులో కందుకూరు మండలం దాసర్లపల్లి తండా, మాడ్గుల మండలం పల్లెతండా, కొర్ర తండా, సంద్రలగూ తండా, మహేశ్వరం మండలంలోని ఉప్పుగూడ తండా, మంచాల మండలంలోని కొర్రవాని తండా పాలక వర్గం (వార్డు సభ్యులు, సర్పంచ్ స్థానాలు) మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**మూడో విడతలో..**
**జీపీలు, ఏకగ్రీవం, ఎన్నికలు జరిగేవి, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు**

| మండలం | సర్పంచ్ | ఏకగ్రీం | ఎన్నికలు జరిగే స్థానాలు | అభ్యర్థులు |
|---|---|---|---|---|
| అబ్దుల్లాపూర్‌మెట్ | 14 | 01 | 13 | 42 |
| ఇబ్రహీంపట్నం | 14 | 0 | 14 | 37 |
| కందుకూరు | 35 | 03 | 32 | 117 |
| మాడ్గుల | 33 | 03 | 30 | 105 |
| మహేశ్వరం | 30 | 02 | 28 | 101 |
| మంచాల | 23 | 01 | 22 | 74 |
| యాచారం | 24 | 0 | 24 | 83 |
| మొత్తం | 173 | 10 | 163 | 559 |

**మూడో విడతలో..**
**వార్డు స్థానాలు, ఏకగ్రీవం, ఎన్నికలు జరిగేవి, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు**

| మండలం | వార్డు | ఏకగ్రీం | ఎన్నికలు జరిగే స్థానాలు | పోటీలో ఉన్న అభ్యర్థులు |
|---|---|---|---|---|
| అబ్దుల్లాపూర్‌మెట్ | 134 | 08 | 126 | 368 |
| ఇబ్రహీంపట్నం | 144 | 04 | 140 | 354 |
| కందుకూరు | 312 | 33 | 279 | 813 |
| మాడ్గుల | 294 | 62 | 232 | 664 |
| మహేశ్వరం | 258 | 12 | 246 | 665 |
| మంచాల | 216 | 11 | 205 | 560 |
| యాచారం | 232 | 12 | 220 | 667 |
| మొత్తం | 1590 | 142 | 1448 | 4091 |

# నేడే పోలింగ్...!

*మొదటిపేజీ తరువాయి...*

బందోబస్తు ఏర్పాటు చేశారు.

**జాగ్రత్తగా వ్యవహరించాలి : కలెక్టర్**

ఈనెల 11న జరిగే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి తెలిపారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను బుధవారం శంషాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి అధికారులకు పంపిణీ చేసిన ఎన్నికల మెటీరియల్‌ను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. మైక్రో అబ్జర్వర్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. మైక్రో అబ్జర్వర్‌లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సలను పరిశీలించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలన్నారు. డ్రిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రం చేరుకునిఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలిపాలని చెప్పారు. తాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను క్షుణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకట్రెడ్డి, శంషాబాద్ తహసీల్దారు రవీందర్, ఎంపిడీవో మున్నీ, తదితరులున్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన
# 17 మంది అధికారులు సస్పెండ్

*మొదటిపేజీ తరువాయి...*

పోలింగ్ అధికారులుగా నియమించగా, వీరు విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినం దున జిల్లా కలెక్టర్ విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దౌల్తాబాద్ మండలానికి చెందిన గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులుగా నియమించిన వారిలో 14 మంది విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున జిల్లా కలెక్టర్ వీరిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. వంగరి అఖిల్, తన్వీర్ ఫాతిమా, రాజశేఖర్, నాటికరూ నీలప్ప, తలారి పద్మమ్మ, కే .మౌనిక, విజయ లక్ష్మి, కాల్ కొండి గోపి సాయి, పానుగంటి శారద, ఎండి ఆయుబ్ పాష , సిందే శ్రీనివాస రమేష్ , ఎక్కెల్లి భీమయ్య, సబీహ సుల్తానా, ఇస్రా జాబిన్ లను ఎన్నికల విధులకు గైర్హాజరు అయినందున వీరిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఫస్ట్ పేజ్ జిపి ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలి

*మొదటిపేజీ తరువాయి...*

వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాండూర్ ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో, తాండూర్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని పరిశీంచారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొంరాస్ పేట ఎంపిడిఓ కార్యాలయం లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వెళ్లి ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారీగా వేరు చేసి సిద్ధంగా



ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు, బాక్స్ లు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రి బ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజ న వసతి



కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, తాగునీరు, లైటింగ్, పా ర్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రూట్ల ల వారీగా బస్సులు బయలుదేరే విధంగా జిల్లా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల పనులు వేగవంతం చేయాలి



*మొదటిపేజీ తరువాయి...*

అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నందున ఆలస్యాలకు తావులేకుండా వేగవంతమైన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి కోర్టు కేసులు, భూస్వాధీన సమస్యలను కేసు వారీగా సమీక్షించి, సమగ్ర నివేదికల ఆధారంగా పరిష్కార మార్గాలు సిద్ధం చేయాలని సూచించారు. కోర్టు కేసుల పూర్వాపరాలు, విస్తరణకు అడ్డంకులుగా ఉన్న అంశాలపై కలెక్టర్ స్వయంగా వివరాలు తెలుసుకొని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేస్తూ నిర్మాణ పనుల వేగాన్ని పెంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) : గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపర్చిన బ్యాలెట్ యూనిట్, ఎన్నికల సామాగ్రి గదులను పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవావలని సూచించారు. గోదాం సీల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెచిరి యంత్రాలను పరిశీలించారు. అనంతరం వారి సమక్షంలో సీల్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెకంట్‌రెడ్డి, తహసీల్దారు బొమ్మ రాములు, వివిధ పార్టీల నాయకులు పల్గొన్నారు.

# హెల్మెట్ మీ రక్షణ కవచం

**● మిత్రుడి పుట్టినరోజు కానుకగా వాహనదారులకు హెల్మెట్లను అందించిన తోటి మిత్రులు ● రోడ్డు ప్రమాదంలో తమ మిత్రుడు హెల్మెట్ ధరించి ఉంటే బ్రతికేవాడేమోనన్న తోటి మిత్రులు ● ఆదర్శవంతమైన కార్యక్రమంకు ఆ మిత్రులను ప్రశంసించిన కీసర సిఐ ఆంజనేయులు**






**కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 10):** చిన్నప్పటి నుండి కలిసి తిరిగిన స్నేహితుడు రోడ్డు ప్రమాదంకు గురై చిన్నవయసులోనే మరణించడంతో తోటి స్నేహితులను ఆలోచింపజేసింది. వాహనం నడిపేటప్పుడు బాధ్యతతో హెల్మెట్ దరించి ఉంటే ప్రాణాలతో బయటపడేవాడెమో అనుకున్నారు. కానీ గడిచిన కాలం, పోయిన ప్రాణం తిరిగిరాదని గమనించి కొంతమందికైనా సహాయం చేయాలి అనుకున్నారు ఆ తోటి స్నేహితులు. జూన్ నెలలో కీసర సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బిబినగర్ మండలం జియాపల్లి తాండ కు చెందిన బాణోత్ కళ్యాణ్ నాయక్ (18) మరణించిన విషయం తెలిసిందే. కాగా అతనిది బుధవారం పుట్టినరోజు సందర్భంగా కళ్యాణ్ నాయక్ స్నేహితులు కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులుతో వారు అనుకున్న సేవా కార్యక్రమం గురించి వివరించారు. స్పందించిన సిఐ వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ కీసర పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు వారిచేత హెల్మెట్లను అందింపజేశారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాన్ని చేయడం ప్రశంశనీయమన్నారు.

**కళ్యాణ్ మిత్రులను అభినందించిన సిఐ...**

సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం చెప్పట్టినందుకు కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో మరణించిన కళ్యాణ్ నాయక్ స్నేహితులను ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయస్సులో స్నేహితుడు రోడ్డు ప్రమాదంకు గురై హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణించడం, అలాంటి ఘటనలు మరెవ్వరికి జరుగవద్దనే ఆలోచనతో తోటి స్నేహితులు వాహనదారులకు కళ్యాణ్ పుట్టినరోజు కానుకగా హెల్మెట్లను అందించడంపై అతని స్నేహితులు దారవత్ ప్రవీణ్ నాయక్, దారవత్ మధు నాయక్, దారవత్ దినేష్ నాయక్, దారవత్ నితిన్ నాయక్, దారవత్ దినేష్ నాయక్, దారవత్ కిరణ్ నాయక్, కాట్రోత్ దుర్గ నాయక్, బాణోత్ సాయి నాయక్ లను సిఐ, ఎస్సై లు ప్రశంసించారు.



**నిర్లక్ష్యంతో విలువైన ప్రాణాలు పోతున్నాయి...: సిఐ ఆంజనేయులు**

ప్రజలకు, వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను కీసర సిఐ ఆర్కపల్లి ఆంజనేయులు వివరించారు:

**–"ప్రతి సంవత్సరం హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాల్లో వందలాది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు."**

**–"హెల్మెట్ వాడకం వల్ల ప్రమాదాల్లో తల గాయాలు ఎదురయ్యే శాతం గణనీయంగా తగ్గుతుంది."**

**–"చట్టపరమైన కర్తవ్యం మాత్రమే కాదు, కుటుంబం కోసం – మన జీవితం కోసం – హెల్మెట్ తప్పనిసరి."**

**–"ప్రతి రైడర్‌తో పాటు పిలియన్ రైడర్ కూడా హెల్మెట్ ధరించాలి."**

సమాజంలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. యువత హెల్మెట్‌ను అలవాటుగా మార్చుకోవాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 ఫినాలే ముగింపు




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) :** జిహెచ్ఎంసి పోచారం సర్కిల్ పరిధి దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో 48 గంటలపాటు నాన్‌స్టాప్‌గా సాగిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలే మంగళవారం విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా వచ్చిన ఇంజినీరింగ్ విద్యార్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సాంకేతిక పరిష్కారాలతో పోటీలో ప్రతిభ కనబరిచారు. యువతలో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు కేంద్రం, ఏఐసిటిఈ ఇన్ఫోసిస్ సంయుక్తగా నిర్వహించే ఈ హ్యాకథాన్‌కు వేలాది ఎంట్రీలు రాగా, ఫైనల్‌కు 20 జట్లు (120 మంది విద్యార్థులు) మాత్రమే ఎంపికయ్యాయి.

ఎర్త్ సైన్సెస్, సముద్ర పరిశోధన, జీవవైవిధ్యం, కృత్రిమ మేధస్సు తదితర విభాగాలు సూచించిన సాంకేతిక సవాళ్లపై విద్యార్థులు అఖండంగా పనిచేసి తమ ప్రాజెక్టులను సమర్పించారు. చివరగా నాలుగు జట్లు విజేతలుగా నిలిచాయి. ఒక్కో జట్టుకు రూ.1.50 లక్షల నగదు, ప్రశంసాపత్రం, మెమెంటో బహుమతిగా అందించారు. మణిపాల్ యూనివర్సిటీ (జైపూర్), కాశీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఉత్తరప్రదేశ్), వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆంధ్రప్రదేశ్), అజయ్‌కుమార్ గార్గ్ ఇంజినీరింగ్ కాలేజ్ (ఉత్తరప్రదేశ్) జట్లు పురస్కారాలు పొందాయి. ముగింపు కార్యక్రమంలో చైర్మన్ సంధ్యావళి, సెక్రటరీ నల్ల మల్లారెడ్డి విజేత లకు బహుమతులు అందజేశారు. డైరెక్టర్ డా.దివ్య నల్ల, డైరెక్టర్ ప్రొఫెసర్ స్నేహ నల్ల, కేంద్ర ప్రతినిధి డా.ఐ.ఎన్.భీమలింగేశ్వర రెడ్డి, సామ్రాట్ షిండే, ప్రిన్సిపాల్ డా.ఎంఎన్.వి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.రాజశేఖర్, సిఎస్ఇ హెడ్ డా. రాజు తదితరులు పాల్గొన్నారు.

### కీసరను జిహెచ్ఎంసీ 1వ డివిజన్‌గా ప్రకటించిన

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**● మాజీ వార్డు సభ్యులు స్వప్న విజయ్ రెడ్డి**



**కీసర,మేజర్ న్యూస్(డిసెంబర్,10):** కీసర ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసీ)లో 1వ డివిజన్‌గా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు మాజీ కీసర వార్డ్ సభ్యులు రామిడి స్వప్న – రామిడి విజయ్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ కీసర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన తీరు అభినందనీయమని పేర్కొన్నారు. కీసర ప్రజల దీర్ఘకాల డిమాండ్ నెరవేరటంతో భవిష్యత్‌లో మౌలిక వసతుల పనులు మరింత వేగవంతం కానున్నాయని తెలిపారు. కీసర డివిజన్ పరిధిలో కీసర, అంకిరెడ్డిపల్లి, యాదగార్పల్లి, నర్సంపల్లి ధర్మారం, తిమ్మాయిపల్లి, చీర్యాల గ్రామాలు చేర్చినట్లు వివరించారు. అదే విధంగా, త్వరలో కీసర గుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయానికి కూడా ఇదే విధంగా ప్రాధాన్యత ఇచ్చి మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని ముఖ్యమంత్రిపై ఆశాభావం వ్యక్తం చేశారు. కీసర గుట్ట చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని స్పష్టం చేశారు.

# అభివృద్ధికి బాటలు వేయండి...

**● కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి..**
**● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పూడూర్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 10):** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కడుమూరు,మిట్ట కంకల్ గ్రామాలలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడుమూరు గ్రామం అభివృద్ధి చెందాలంటే మంచన్పల్లి సురేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.గ్రామ ప్రజల అదృష్టం మేరకు ఈసీ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి అదనంగా మరో 70 ఇందిరమ్మ ఇల్లు కావాలని గ్రామస్తులు కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చొరవతో పరిగి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు.ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో పేదలందరికీ ఎన్నో సంక్షేమ పథకాలు ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు రైతు రుణమాఫీ,రైతు భరోసా లాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్‌కి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. అనంతరం మిట్ట కంకల్ గ్రామంలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రావుల గోపాల్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ సర్పంచ్ శ్యాం కుమార్ గ్రామానికి అదనంగా మరో 25 ఇందిరమ్మ ఇల్లు కావాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడుమూరు ఆనందం,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్యాం కుమార్,నాయకులు సుధాకర్ రెడ్డి,బాదం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,బందయ్య, యాదయ్య యువజన సంఘాల సభ్యులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

●ఈనెల 11, 12 తేదిలలో కడ్తాల్ మండల పరిషత్‌లో పోస్టల్ బ్యాలెట్ అందుబాటులో ఉంటుంది ●వివరాలు తెలిపిన కడ్తాల్ ఎంపిడిఓ, సహాయ జిల్లా ఎన్నికల అధికారిణి సుజాతనాయక్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 10): తెలంగాణ 2వ సాధారణ ఎన్నికల రెండో దశ లో భాగంగా ఈనెల 14న కడ్తాల్ మండలంలో జరిగే పోలింగ్‌కు కేటాయించబడ్డ ఎన్నికల విధుల్లో ఉన్నవారితో పాటు ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనార్థం ఈనెల 11, 12 తేదిలలో పోస్టల్ బ్యాలెట్‌ను మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంచుతున్నట్లు కడ్తాల్ ఎంపిడిఓ, సహాయ జిల్లా ఎన్నికల అధికారిణి సుజాతనాయక్ తెలిపారు. ఉదయం 10-30 గవటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉండే పోస్టల్ బ్యాలెట్ ను ఎన్నికల విధుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు పోస్టల్ బ్యాలెట్ వివరాలను బుధవారం ఎంపిడిఓ సుజాత నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.



# మండల వ్యాప్తంగా 105 మంది సర్పంచ్ అభ్యర్థులు

- మాడ్గుల మండలంలో 34 జిపిలు, 302 వార్డులకు గాను హైకోర్టు ఉత్తర్వులతో నర్సంపల్లి జి.పి ఎన్నిక నిలిపివేత
- కొర్రతాండ, పల్లెతాండ, సంద్రాల్లగడ్డతాండ జి.పిలు ఏకగ్రీవం కాగా 30 జి.పిలలో ఎన్నికలు
- అభ్యర్థులకు గుర్తులు కేటాయించబడి.. ఓటర్ల ప్రసన్నానికి ముమ్మరంగా ప్రచారాలు



మాడ్గుల మండలపరిషత్ కార్యాలయ భవన సముదాయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 10): మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు నర్సంపల్లి గ్రామపంచాయతి ఎన్నికను అధికారులు నిలిపివేయగా కొర్రతాండ, పల్లెతాండ, సంద్రాల్లగడ్డతాండ గ్రామపంచాయతిలు ఏకగ్రీవమయ్యాయి. ఈనేపథ్యంలో ఈనెల 9న మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత మండల వ్యాప్తంగా 105మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ క్రమంలో అందుగుల జి.పిలో పోతులపల్లి శ్రీనివాసులు, బండపల్లి మధు, బుర్రి మహేందర్‌లు సర్పంచ్ బరిలో ఉండగా అన్నెబోయిన్‌పల్లిలో అంజయ్య, ఆమనగంటి నరోత్తమ్‌రెడ్డి, ఆమనగంటి భాస్కర్‌రెడ్డి, గడ్డం సంజీవరెడ్డి, మట్ట సాలయ్య, సూధినమోని హన్మంత్, అంతంపేటలో యేటెల్లి వెంకటయ్య, గోలి శ్రీనివాస్‌రెడ్డిలు, అవురుపల్లిలో కామల్ల చెన్నకేశవులు, కిన్నెర పోశయ్య, కూన శ్రీను, నాగిల్ల శ్రీరాములు, పోలె హరిక్రిష్ణలు సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. అదేవిధంగా అప్పారెడ్డిపల్లిలో ఉడుతల యాదయ్య, ఉడుతల సత్తయ్య, కాస సత్యనారాయణ, తోట చంద్రయ్య, వరికుప్పల క్రిష్ణ, ఆర్కపల్లి జి.పిలో కల్లు భాగ్యలక్ష్మి, తోలు పుష్పలత, దండు రజిత, ముకురోజు కళమ్మ, యాచారపు శిరీష సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. బ్రాహ్మణపల్లిలో కోరుకోరు తిరుపతయ్య, గూడూరు బక్కయ్య, జెల్ల అచ్చయ్య, జెల్ల యాదయ్య, రాజమోని గోపాల్, చంద్రాయన్‌పల్లిలో ఆమనగంటి రాధ, ఏమిరెడ్డి శారద, కసిరెడ్డి సరళ, దోనాల నిఖిల, దొడ్లపహాడ్‌లో కాయితి అభినంధన్‌రెడ్డి, ముచ్చర్ల ఈదమయ్య, శ్రీనివాస్‌పాలకూర్ల , ఫిరోజ్‌నగర్‌లో కలకొండ జంగమ్మ భర్త. రాములు, కలకొండ జంగమ్మ భర్త శ్రీను, గిరికొత్తపల్లిలో ఇట్టె అండాలమ్మ, ఇట్టె భాగ్యమ్మ, వంగూరి వకులాదేవి, గుడితాండ జి.పిలో కాట్రవత్ సురేష్, వి. మధు, రాందాస్ వడ్త్యా, రేవంత్ వడ్త్యావత్, వడ్త్యా సంతోష్, వడ్త్యావత్ నవీన్‌కుమార్‌లు సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. అదేవిధంగా ఇర్విన్ జి.పిలో పల్లేటి బుచ్చయ్య, పెంటమల్ల శ్రీశైలం,బద్ది నర్సింహ్మా,బావండ్లపల్లి కోటయ్య, బావండ్లపల్లి నర్సింహ్మా, జర్పులతాండ జి.పిలో జర్పుల కమిలి, జర్పుల సంగీత, జర్పుల హీరాదేవి, జయరాంతాండలో వడ్త్యా బాలునాయక్, వడ్త్యావత్ లక్ష్మణ్, వడ్త్యావత్ సుమన్, కలకొండలో డొంకి లక్ష్మమ్మ, నక్కెరకంటి లక్ష్మమ్మ, పార్వతమ్మ డొంకి, కాశగూడెం లో ఎస్.కె యూసూబ్, షేక్ చాన్‌పాష, కాట్రగానితాండ జి.పిలో కాట్రావత్ శాంతి, కాట్రావత్ సుశీల, కొల్కులపల్లి జి.పిలో అనురాధ భట్టు, భట్టు ధర్మారెడ్డి సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. అదేవిధంగా కొత్తబ్రాహ్మణపల్లిలో ఆరోగ్యరెడ్డి జడ్డు, దుగ్గింపూడి మర్రెడ్డి, కూభ్యతాండలో నేనావత్ దేవి, నేనావత్ సునిత, మాడ్గులలో జెల్ల అంజమ్మ, ముదెంటి రజితలు సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. నాగిల్ల జి.పిలో పాలకూర్ల సంతోష, పాలకూర్ల స్వప్న, బర్రె అలివేలు అలియాస్ బర్రె పద్మమ్మ, నల్లజెర్వు గ్రామపంచాయతిలో కట్ట జయమ్మ, కట్ట లాలమ్మ, కట్ట సహన, కట్ట స్వర్ణలత, కె. సుగుణమ్మ,బి.శిరీష , నల్లవారిపల్లి జి.పిలో జంగయ్య ఎలగొండ్ల, మారపాకుల వెంకటయ్యలు సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. నర్సాయపల్లి జి.పిలో కొత్త జ్యోతి, రెడ్డి శోభారెడ్డిలు సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉండగా పకీరతాండలో కొడావత్ రవి, రామావత్ రఘు, రామావత్ విజయకుమార్, ఆర్. రవి, కె. శారద, పల్గుతాండ జి.పిలో జటావత్ పార్వతి, బాణావత్ పద్మ, రాందుగ్యాలలో వడ్త్యావత్ మోతిలాల్, వడ్త్యావత్ శంకర్‌నాయక్, వడ్త్యావత్ హనుమంతు, వడ్త్యావత్ తిరుపతి, సభావత్ సత్తయ్య, సుద్ధపల్లి జి.పిలో గజ్జ స్వాతి, యాచారం స్వాతిలు సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. కాగా ఏకగ్రీవమైన మూడు గ్రామపంచాయతిలలో కొర్రతాండ సర్పంచ్‌గా కొర్ర జబ్బర్‌లాల్ , పల్లెతాండ సర్పంచ్‌గా విస్లావత్ సరిత, సంద్రాల్లగడ్డతాండ సర్పంచ్‌గా సభావత్ జైపాల్‌లు ఎన్నికయ్యారు.

## పిగ్లీపూర్ సర్పంచ్‌గా కోట ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవం

- ముగ్గురు వార్డు సభ్యులు సైతం - ధృవపత్రాలు అందజేసిన రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పిగ్లీపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కోట ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఆయన పానెలో వార్డు మెంబర్లుగా నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 2వ వార్డు అభ్యర్థి జక్కుల జాన్సీ, 7వ వార్డు అభ్యర్థి దుర్గం నర్సింహ, 8వ వార్డు అభ్యర్థి కోలన్ హరిణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగ గ్రామ పంచాయతీలో 800 మంది ఓట్లు ఉన్నారు. తాజా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోట ప్రభాకర్ రెడ్డి మొదటి రోజు తన నామినేషన్ దాఖలు చేయగా అదే రోజు కోట లక్ష్మారెడ్డి సైతం తన నామినేషన్ దాఖలు చేశారు. అయితే కోట లక్ష్మారెడ్డి తన నామినేషన్ ఉపసంహరించుకుంటాడని, అప్పుడు కోట ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అవుతారని అందరు భావించారు. కానీ చివరి రోజు ఎవ్వరు ఊహించని విధంగా బచ్చిగళ్ల జంగయ్య, బద్దుల ఐలయ్య, సయ్యద్ అబ్రార్ హుస్సేన్, ఉత్తేజ్ యాదవ్ తమ నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఎన్నికలు అనివార్యంగా మారాయి. ఉన్నట్టుండి అనూహ్యంగా కోట లక్ష్మారెడ్డి, బచ్చిగళ్ల జంగయ్య, బద్దుల ఎల్లయ్య, సయ్యద్ అబ్రార్ హుస్సేన్, ఉత్తేజ్ యాదవ్ లు మంగళవారం తమ నామినేషన్లు ఉపసంహరించుకోవటంతో నుంచి ఆరుగురు సర్పంచ్? అభ్యర్థులుగా కోట ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ ఎన్నికకు మార్గం సుగమమైంది. సర్పంచ్ పదవికి పోటీలో అభ్యర్థులు ఎవరు లేకపోవటంతో కోట ప్రభాకర్ రెడ్డి పిగ్లీపూర్? సర్పంచ్?గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డికి, ముగ్గురు మెంబర్ల కు వారి ఎన్నికను దృవీకరిస్తూ రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్ దృవపత్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా గ్రామంలో అభ్యర్థులు పోటీలో ఉన్న ఐదు వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.

## బాలాజీ ఆలయాన్ని జల్‌పల్లి డివిజన్‌కు మార్చాలి

★ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేసిన నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): అతి పురాతనమైన మామిడిపల్లి బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని జల్ పల్లి డివిజన్ కు మార్చేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే ఇంద్రారెడ్డిని మామిడిపల్లి, జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు యాతం పవన్ యాదవ్, సుక్క శివకుమార్ జిల్లెలిగూడ క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిహెచ్ఎంసి విలీన ప్రక్రియలో భాగంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11,12వ డివిజన్ లు జల్ పల్లికి కేటాయించబడ్డాయని, అలాగే మామిడిపల్లి గ్రామంలో ఉన్న అతి పురాతన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పహాడీ షరీఫ్ డివిజన్ లోకి మార్చారని తెలిపారు. అయితే మామిడిపల్లి గ్రామానికి చెందిన బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పహాడీ షరీఫ్ డివిజన్ లోకి కాకుండా, జల్ పల్లి డివిజన్ లోకి మార్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మామిడిపల్లి ప్రాంతానికి సంబంధించిన ఆలయాన్ని పహాడి షరీఫ్ లో కలపడం ద్వారా ఆలయ చరిత్ర దెబ్బ తినడమే కాకుండా, సమస్యలు కూడా తలెత్తి అవకాశం ఉందన్నారు. జిహెచ్ఎంసి విలీన ప్రక్రియలో భాగంగా మామిడిపల్లి గ్రామానికి సంబంధించిన డివిజన్లను పరిశీలించి, పునర్విభజన చేసేలా కృషి చేయాలన్నారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, జల్ పల్లి బిఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షులు ఉస్కేమూరి నిరంజన్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, జల్ పల్లి బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు షేక్ అఫ్జల్, మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్ గౌడ్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, నాగేష్ ముదిరాజ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గా వస్తున్న, “కత్తెర” గుర్తు కు ఓటును వేసి గెలిపించండి...

- గోరటి వెంకటేశం అనే నన్ను నంది వనపర్తి గ్రామ ప్రజలు ఆశీర్వదించండి -గ్రామ విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాధ్యత వహిస్తా...

-కమ్యూనిటీ ట్యూషన్ సిస్టం, కంప్యూటర్ విద్య నిరంతరం పకడ్బందీగా అమలు చేస్తా




యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): చిన్నారుల ఇంగ్లీష్ చదువు, ఇంగ్లీష్ మాట్లాడే దిశగా అడుగులు వేసి, గ్రామ యువతను పెద్ద ఆఫీసర్లు చేయడమే లక్ష్యంగా పని చేస్తానని నంది వనపర్తి గ్రామ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం తెలిపారు. బుధవారం రోజు గోరటి వెంకటేశం కత్తెర గుర్తు సింబల్ వాల్ పోస్టర్, బ్యాలెట్ పేపర్ ప్రింట్, కండువాలు నంది వనపర్తి జ్ఞానసరస్వతి ఆలయ వినాయక విగ్రహం వద్ద కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరటి వెంకటేశం మాట్లాడుతూ...కొండంత అండగా బి ఆర్ ఎస్ పార్టీ ఉంది, తెలంగాణ తెచ్చిన పార్టీ, తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం నిలిపిన పార్టీ, భవిష్యత్ తరాలకు మంచి మార్గం చూపిన పార్టీ, ముందు చూపు ఉన్న మహోత్తర పార్టీ ఆధ్వర్యంలో మీ ముందుకు వస్తున్న ఆశీస్సులు అందిచండి అని నంది వనపర్తి ప్రజలను కోరారు. నంది వనపర్తి గ్రామ బి ఆర్ ఎస్ నిప్పు కణిక, చురుకై న లీడర్, మంచి మనసున్న మహారాజు డాక్టర్ రాజు నాయక్ నీడ లో తల దాచు కోవడానికి, ఆయన అడుగు జాడల్లో, ఆయన తో కలిసి అడుగులు వేస్తున్నానని, ఆయన ఆలోచన తో నా ఆలోచన తోడు చేసి గ్రామ అభివృద్ధి లో పాలుపంచుకొని, గ్రామాన్ని పది తరాలు గుర్తు పెట్టుకునే దిశలో అడుగులు వేయిస్తా అని, ఆశీర్వదించండి, ఆశయ సాధన కు సహకరించండి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో అతి పెద్ద గ్రంథాలయం ఏర్పాటు చేసి ఐఏఎస్, ఐ పి ఎస్, గ్రూప్స్ ఉద్యోగ సాధన కోసం మెటీరియల్, ప్రేరణ తరగతులు, శిక్షణ తరగతులు, ప్రత్యేక స్టడీ హాల్ ఏర్పాటు చేసి ఉన్నత ఉద్యోగ సాధన కోసం కృషి చేసి నంది వనపర్తిని ఆఫీసర్ల ఫ్యాక్టరీగా తీర్చిదిద్దుతా అని అన్నారు.గ్రామంలో ఉన్న అన్ని విద్యాలయాలను నిత్యం సందర్శిస్తానని, ప్రతి రోజు ఒక తరగతి గదికి హాజరు అవుతానని తెలిపారు.మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, మహిళ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా అన్నారు.

రైతులకు పంటల సాగుకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి, ప్రతినెల రైతుల కోసం గ్రామ సభ ఏర్పాటు చేసి పంట సాగు, దిగుబడి చర్చతో పాటు లాభ, నష్టాలు వివరాలు సేకరించి తొడ్పాటు కోసం కృషి చేస్తామన్నారు.గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు, పచ్చదనం కోసం ప్రతి వీధిలో చెట్లు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్,ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా పని చేస్తా అని హామీ ఇచ్చారు.దిక్కులేని వారికి కొడుకును అవుతాను ఆడపడుచులకు అన్న నవుతా మీ తమ్ముడిగా మీకు సేవ చేస్తాను అని నంది వనపర్తి గ్రామ ప్రజలతో పేర్కొన్నారు.గ్రామంలోని క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో పాల్గొనే విధంగా వారికి అనుభవజ్ఞులు లచే శిక్షణ ఏర్పాటు చేసి గ్రామంలో మిని స్టేడియం నిర్మాణం చేస్తన్నారు.

గ్రామంలోని ప్రతి ఒక్కరూ వివిధ ఫంక్షన్స్ కోసం ఉచిత ఫంక్షన్ హాల్ నిర్మాణం గెలిచిన ఆరు నెలల్లోనే అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. రాత్రి గస్తి కోసం గ్రామ రక్షణ కోసం ఇద్దరు గుర్కాలను నియమించి, ప్రతి వీధి లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తన్నారు.గోరటి వెంకటేశం అనే తను అందరివాడినని, మీ అందరి సపోర్ట్ నాకు కావాలని కోరుతూ, దయచేసి బి ఆర్ ఎస్ అభ్యర్థి గా వస్తున్న, కత్తెర గుర్తు కు మీ అమూల్య మైన ఓటును వేసి తనను గెలిపించమని, గ్రామంలో కొత్త అభివృద్ధిని తీసుకొని వద్దాం, మంచి మార్పు కోసం శ్రీకారం చుడుదామని అన్నారు.

సూర్య
www.suryaa.com



# సజావుగా ఎన్నికల నిర్వహించాలి...

- చెక్ లిస్ట్ చూసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం తాండూర్ ఎంపి డిఓ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను ఆయన పరిశీలించారు. నేడు జరగనున్న మొదటి విడత నేడు గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో, తాండూర్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి... పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్‌ని చెక్ చేశారుపోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొంరాస్ పేట్ ఎంపిడిఓ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వెళ్లి...ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు.





బ్యాలెట్ పత్రాలు, బాక్స్‌లు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రి బ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారినిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని,విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియ జేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చూడాలన్నారు. రూట్లల వారీగా బస్సులు బయలుదేఒముందు జాగ్రత్తలు వహించాలని సూచించారు బయలు దేరేముందు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏంఎ సత్తార్, ఎంపీడీవో విశ్వప్రసాద్, తహసీల్దార్ తారా సింగ్, తదితరులు పాల్గొన్నారు.






# అమూల్యమై ఓటు బోయిని మంజులకు వేసి భారీ మెజార్టీతో గెలపిద్దాం..

- ఎమ్మెల్యే సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకోత్తాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిచ్చప్ప

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 10):** మూల్యమైన ఓటు బోయిని మంజుల బిచ్చప్పకు వేసి భారీ మేజార్టీతో గెలపిద్దాం. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకోవడంతో పాటు పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందామని గోపాల్‌పూర్ గ్రామ సీనియర్ నాయకుడు బోయిని బిచ్చప్ప అన్నారు. బుదవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్పతో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించి బోయిని మంజుల బిచ్చప్పకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్ , తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు నాయకత్వంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు గోపాల్‌పూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామ ప్రజల సహకారం ఉంటే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో పాటు ప్రభుత్వం నుండి వచ్చె ప్రతి పథకాన్ని గోపాల్‌పూర్ గ్రామ ప్రజలకు అందేల చుస్తానని బిచ్చప్ప ఓటర్లకు తెలియచేశారు. మీ ఒక్క ఓటు ఎంతో అమూల్యమైందని వృధా కాకుండా తమకు ఓటు వేసి భారీ ఎమెజార్టీతో గెలపించాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల బిచ్చప్ప పాటు పంచాయతి వార్డులకు గెలపించాలని కోరారు. గోపాల్‌పూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పెద్దేముల్ మండల గోపాల్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు






బోయిని మంజుల బిచ్చప్ప సర్పంచ్ అభ్యర్థి



బోయిని
శివకుమార్



బోయిని
మహేష్‌కుమార్

## అవరోధాలను అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి

- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా
- మేడ్చల్ జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 10):** మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జిహెచ్ఎంసీ 1వ, కీసర డివిసన్ తిమ్మాయిపల్లిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా హాజరై, దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ – "దివ్యాంగులు తమ ఆత్మస్థైర్యం, పట్టుదలతో ప్రతి రంగంలోనూ విజయాలను సాధించగలరని, సమాజం కూడా వారికి తోడుగా నిలవాలని" సూచించారు. అనంతరం, నవంబర్ 26న జిల్లా స్థాయిలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడా పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. జిల్లా సంక్షేమ అధికారిణి శారద, డీఆర్డీవో సాంబశివరావు మాట్లాడుతూ – "దివ్యాంగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామన్నారు."ఈ కార్యక్రమంలో జిల్లా సీడీపీవోలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దివ్యాంగుల అసోసియేషన్ అధ్యక్షులు, ఎన్జీవో ప్రతినిధులు, డీఆర్డీవో సిబ్బంది, సంక్షేమ శాఖ అధికారులు, బీఆర్‌బీ కార్యాలయ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

కొడంగల్ మండలంలో 24 పంచాయతీలకు నేడు పోలింగ్



ఎన్నికల సామాగ్రి తీసుకెళ్తున్న సిబ్బంది

**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 10):** గ్రామ పంచాయతీ తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. గురువారం జరిగే పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం అయ్యారు. కొడంగల్ మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో టేకుల్‌కోడ్ గ్రామం ఏకగ్రీవం అయింది. మిగతా 24 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. బుధవారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ ద్వారా పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి పంపిణీ చేశారు. కొడంగల్ మండలాన్ని 9 రూట్‌లుగా విభజించి సామాగ్రి, సిబ్బందిని తరలించేందుకు 19 బస్సులను ఏర్పాటు చేశారు. 24 పంచాయతీల్లో సర్పంచ్ స్థానాల్లో 69 మంది, 155 వార్డులకు 348 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కొడంగల్ మండలంలో మొత్తం 30,732 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధుల్లో పీవోలు 212, ఏపీవోలు 260 మంది పాల్గొననున్నారు. గురువారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపుతో గెలుపొందిన అభ్యర్థులను అధికారులు ప్రకటించనున్నారు.

## అభ్యర్థులు పరిమితులను లోబడి వ్యవహరించాలి : ఎలక్షన్ అబ్జర్వర్ చెన్నారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు పరిమితులకు లోబడి వ్యవహరించాలని ఎలక్షన్ అబ్జర్వర్ చెన్నారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పోటీ చేయు అభ్యర్థులకు విధివిధానాలను వివరించారు. సర్పంచ్ అభ్యర్థి ఖర్చు చేసే పరిమితి 1.5 లక్షల రూపాయలు వార్డు మెంబర్ గా పోటీ చేసే అభ్యర్థి పరిమితి 30 వేల రూపాయలు మించకూడదని తెలిపారు. అభ్యర్థులు ప్రచారంలో ఏవైనా వాహనాలు, ర్యాలీలు, లౌడ్ స్పీకర్ల కోసం తహసిల్దార్ అనుమతి పొందాలని, వాటిని ఖర్చులలో లెక్కించబడతాయని అభ్యర్థులకు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, సిఐ సీతారాం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన సదస్సు

**- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు - పలువురి అనుమానాలను నివృత్తి చేసిన ఎన్నికల అధికారులు**



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 10) : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటి చేస్తున్న సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల అధికారులు బుధవారం మండల కేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా మండల ఎన్నికల ప్రత్యేక అధికారి, తహసీల్దారు సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సీఐ అశోక్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం పోటి చేసే అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టన, భయపెట్టిన, లేదా మద్యం, డబ్బు ఆశ చూపినట్లు తమ దృష్టికి వస్తే సదరు అభ్యర్థుల పై చర్యలు తీసుకుంటామన్నారు. పోటిలో ఉన్న అభ్యర్థి మనోభావాలు దెబ్బతినేలా వ్యక్తిగతంగానైనా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే అభ్యర్థులు ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రూ. 1,50,000, వార్డు మెంబర్ అభ్యర్థి రూ. 30వేలు బ్యాంకు అకౌంట్ ద్వారా ఖర్చు పెట్టాలన్నారు. ఖర్చు పెట్టిన వివరాలను బిల్లులతో సహా ఎన్నికల అధికారులకు సమర్పించాలన్నారు. ఒకే అభ్యర్థులు గెలిచాక ఖర్చుల వివరాలు సమర్పించకుంటే వారి ఎన్నికను రద్దు చేస్తారన్నారు. ఉదయం నుంచి రాత్రి పది గంటల వరకే ప్రచారం నిర్వహించాలని సూచించారు. సర్పంచ్ అభ్యర్థికి మాత్రమే వాహన అనుమతి ఉంటుందన్నారు. పోలింగ్ బూత్ లో ఏజెంట్లుగా ఉండేవారు ఎన్నికకు ఒక రోజు ముందే అనుమతి పత్రాలు పొందాలన్నారు.అలాగే బూత్ ఏజెంట్ కచ్చితంగా అదేవార్డుకు చెందిన ఓటరై ఉండాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి అన్ని వార్డుల్లో తన తరపున ఏజెంట్ ను ఏర్పాటు చేసుకొవచ్చు అన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అభ్యర్థులు సంయమనం పాటించాలని సూచించారు.గెలిచిన అభ్యర్థులు ర్యాలీలు తీసుకోవాలంటే తప్పని సరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీస్ వారితో సహకరిస్తేనే ఎన్నికలు సజావుగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిద క్లష్టర్ల రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**టీపీసీసీ సభ్యులు దేపభాస్కర్ రెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): కాంగ్రెస్ ప్రభుత్వంలో టీపీసీసీ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి అన్నారు. కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామ పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీనునాయక్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు మద్దతుగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కందుకూరు మండలంలో అత్యధిక గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, అన్ని గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా గెలిపించండి మీకోసం కష్టపడతా

**–బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి –సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) : ముడిమ్యాల గ్రామ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తానని, గ్రామాభివృద్ధి కోసం ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ముడిమ్యాల గ్రామ ప్రజలకు నా జీవితం అంకితమని, సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తానన్నారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే సహకారంతో అధిక నిధులు మంజూరు చేయించి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్‌లు, వీధి దీపాలు, యువతకు క్రీడలో, ఉపాధి అవకాశాల్లో ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. గ్రామంలో అవసరమైనప్పుడు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు అందించడమే పనిగా పెట్టుకుంటానని తెలిపారు. నన్ను ఆశీర్వాదించి ఓటు వేస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల



పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముడిమ్యాల గ్రామంలో 20వరకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని, తనను సర్పంచ్‌గా గెలిపిస్తే మరో 30వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించే బాధ్యత నాది అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతానని తెలిపారు.వృద్ధులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. ఈప్రచారంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ హరిఫ్ మియా, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె సుదర్శన్‌రెడ్డి, మల్గాని సత్యం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గుట్టంపల్లిలో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..

**- గుట్టంపల్లి సర్పంచ్ అభ్యర్థి ఈ రని జంగయ్య - గ్రామములో రోజు రోజు పెరిగిన మద్దతు - యువ నాయకులు జంగయ్యకే మా ఓటు అంటున్న ఓటర్లు..**




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:10): మండల పరిధిలోని గుట్టం పల్లి లో సర్పంచ్ అభ్యర్థి ఈ రని జంగయ్య ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. నాకు గ్రామ పెద్దలు మహిళలు బ్రమ్మరథం పట్టుతున్నారని జంగయ్య తెలిపారు. గ్రామములోని అన్నివర్గాల ఓటర్లను ప్రభావితం చేశామని ఆయన తెలిపారు. బుధవారం నాడు ఉదయం నుండి ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్ల తో కరచాలనం చేసి నట్టు ఆయన తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వార్డుల విభజనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి

**బీజేపీ తుర్కయంజాల్ సర్కిల్ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 10 ) : జిహెచ్ఎంసిలో వార్డుల విభజన చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని బుధవారం బీజేపీ తుర్కయంజాల్ శాఖ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి స్థానిక సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్కిల్ అధ్యక్షులు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సాంకేతికత లేకుండా, ప్రజా అభిప్రాయం సేకరించకుండా ఎలా పడితే అలా విభజించి వార్డులను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన జీవో ను వెంటనే రద్దు చేయాలని అన్నారు చేశారు.జనాభా వైశాల్యం శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించి వార్డుల విభజన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త రామ్ రెడ్డి, బచ్చిగళ్ళ రమేష్, నోముల కార్తీక్ గౌడ్, కొంండ్రు పురుషోత్తం, నందగిరి సురేష్, కంచరమోని దాసు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గంలో గ్రామ సర్పంచ్ ఎన్నికలకు బిజెపి సిద్ధం

**"వివిధ గ్రామాల్లో ఇన్చార్జ్‌ల నియామకం, అభ్యర్థులకు మీర్ పేట్ మాజీ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):మహేశ్వరం నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ అందేల శ్రీరాములు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఎన్నికల ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. పలు గ్రామాల బిజెపి అభ్యర్థులు గెలవడానికి ఇన్చార్జిల్ గా మీర్ పేట్ ప్రజాప్రతినిధులు నియమించారు.

దుబ్బచర్ల, మురళి నగర్, మొహబ్బత్ నగర్, రచలూరు, లేమూరు గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల బాధ్యతలను చూసేందుకు ఇన్చార్జ్‌లుగా నియామకాన్ని పూర్తి చేశారు. అనంతరం, ఆయా గ్రామాల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ గ్రామాల్లో విస్తృత స్థాయి ప్రచారాన్ని ప్రారంభించి, బిజెపి తరపున అత్యధిక సర్పంచ్‌లు గెలుపొందేలా కృషి చేయనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్‌కి చెందిన మాజీ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, కరుణానిధి, ఎడ్ల మల్లేష్, చేవ్వా శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రూ.20లక్షలు...



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్

- రూ.10 లక్షలు ప్రభుత్వం, మరో రూ.10 లక్షలు ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు..
- పరిగి నియోజక వర్గంలో 21 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం...
- పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 10).** పరిగి నియోజక వర్గ చరిత్రలో తొలిసారిగా 21 మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గ చరిత్రలో ఇంతకుముందు ఎప్పుడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ తరపున 21మంది గ్రామ పంచాయతీ సర్పంచులుగా ఏకగ్రీవం కావడం ఇదే తొలిసారి అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధికి ప్రజలు ఏకకంఠంతో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా ఎన్నికలు జరుగుతున్నటువంటి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎక్కువ శాతం గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలలో అభివృద్ధి ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతుందని ప్రజలు ప్రభుత్వ అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఏ గ్రామంలో చూసినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారని ప్రచార సందర్భంగా తెలిసిందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ ప్రజా పాలనలో అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ రవాణా, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, రుణమాఫీ రైతు భరోసా లాంటి ఎన్నో పథకాలు పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలని సన్నబియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని తెలిపారు. అదేవిధంగా వరి పండించిన రైతులకు రూ.500 బోనస్ మరియు సకాలంలో పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పరిచి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి బీడు రోడ్డు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా హ్యామ్ పథకం ద్వారా పదివేల కోట్లు ఇప్పటికే మంజూరు చేసిందని పరిగి నియోజకవర్గం లో ఇప్పటికే రూ.45 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు వేయించడం జరిగిందని షాద్నగర్, వికారాబాద్ లాంటి పట్టణాలకు పరిగి నుండి 4 వే రోడ్లను మంజూరు చేయించి పనుల దశలో ఉన్నాయని వివరించారు. అప్ప జంక్షన్ నుండి మనీ కూడా వరకు నాలుగు నెలల రహదారి తో పాటు నేవీ రాడార్ స్టేషన్ మరియు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం రైల్వే లైన్ ఏర్పాటు గ్రామాలలో విద్య కొరకు పాఠశాల మౌలిక సదుపాలు సదుపాయాలు ఏర్పాటు కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి ఎన్నో నిధులను మంజూరు చేసి విద్యను అందించాలని లక్ష్యంతో పని చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని అభివృద్ధికి దోహదపడాలని కోరారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**పరిగి నియోజక వర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన మండలాల వారిగా వివరాలు.**

*01. పరిగి - 02 గ్రామాలు.*
**02. పూడూరు - 01 గ్రామాలు.**
*03. దోమ - 05*
**04. చౌడపూర్ - 06**
*05. కుల్కచర్ల - 04*
**06. గండీడ్ - 02**
*07. మహమ్మదాబాద్ - 01*

# కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

- పీలారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల లక్ష్మారెడ్డి



ఉమ్మెంతాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి జానకి సుభాష్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10)**ః కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పీలారంగ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల లక్ష్మారెడ్డి గ్రామ ప్రజలను కోరారు. మంగళవారం ఆయన గ్రామస్తులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్పంచ్ అభ్యర్థిగా తమను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రాంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. తమకు అవకాశం కల్పించాలని ఓటర్లన కోరారు. త్రాగు నీరు, వీధి ద్వీపాలు గ్రామంలో మౌళిక వసతులు కల్పిస్తానని హామి ఇచ్చారు. వికారాబాద్ నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా పీలారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. నిరంతరం గ్రామ ప్రజలందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించా లని ప్రజలను కోరారు. ప్రచారం చేసిన వారిలో గ్రామస్తులతో పాటు సంగమేశ్వర్ ఉన్నారు.

# దమ్మాయిగూడ అభివృద్ధికి మార్గనిర్దేశం చేసిన రాధిక గుప్తా ఐఏఎస్

- పరిపాలనలో నిబద్ధత చూపిన అదనపు కలెక్టర్ సేవలకు అభినందనలు

: సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్ రెడ్డి



**కీసర, మేజర్న్యూస్ (డిసెంబరు,10):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ జిహెచ్ఎంసీలో విలీన ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రత్యేక అధికారిగా పనిచేసిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఐఏఎస్ పరిపాలనలో చూపిన కృషి, అభివృద్ధి కార్యక్రమాలకు అందించిన దిశానిర్దేశం దమ్మాయిగూడ పురోగతికి గణనీయంగా దోహదమైంది. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె తీసుకున్న నిర్ణయాలు, పనితీరులోని పారదర్శకత మున్సిపాలిటీలో పరిపాలనా వ్యవస్థను మరింత బలపరిచాయి. ఈ సందర్భంగా, జిహెచ్ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,"దమ్మాయిగూడ అభివృద్ధికి అవసరమైన పునాది రూపకల్పనలో రాధిక గుప్తా చేసిన నిర్ణయాలు కీలక పాత్ర పోషించాయి. ప్రజా సమస్యలపై స్పందన, అమలులో క్రమశిక్షణ అందరికీ ఆదర్శం" అని తెలిపారు. మున్సిపాలిటీలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా మారినట్టు పేర్కొన్నారు.తరువాత అధికారులు రాధిక గుప్తాకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమూల్యమైన ఓటు కొత్తపల్లి శారదకు వేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం ...
- గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం...

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 10)**ః మీ అమూల్యమైన ఓటు పెద్దేముల్ మండల కొండాపూర్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొత్త పల్లి శారదకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని గ్రామ ప్రజలు కోరారు. బుదవారం పెద్దేముల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కొత్త పల్లి శారదతో పాటు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కార్యకర్తలతో కలసి కొత్త పల్లి శారదకు ఓటు వేసి మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. కొత్త పల్లి శారదను గెలపిస్తే అన్ని విధాల అభివృద్ది చేసుకోవచ్చున్నారు.గ్రామంలో అందరితో కలసి ఉండే వ్యక్తి అని,సమాజంలో అన్ని విషయాలు తెలియడంతో పాటు గ్రామంలో అందరితో కలసి మెలసి సన్నితంగా ఉండే వారన్నారు, ఆ లాంటి కుటుంబకు ఓటు వేసి గ్రామంను మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవచ్చని పలువురు తెలియచేశారు.గ్రామ అభివృద్దికి ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకోచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కొత్త పల్లి శారద తెలియచేశారు. గ్రామ ప్రజల సహకారం ఉంటే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో పాటు ప్రభుత్వం నుండి వచ్చె ప్రతి పథకాన్ని కొండాపూర్ గ్రామ ప్రజలకు అందేల చుస్తానని కొత్తపల్లి శారద ఓటర్లకు తెలియచేశారు. మీ ఒక్క ఓటు ఎంతో అమూల్యమైందని వృధా కాకుండా తమకు ఓటు వేసి భారీ ఎమెజార్టీతో గెలపించాలని కోరారు. గ్రామ అభివృద్దికి గ్రామ ప్రజల ఆశిష్యులు తప్పకుండా ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చున్నారు. సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శారదతో పాటు పంచాయతి వార్డులను పెద్ద మెజార్టీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల కొండాపూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శారద




కొత్తపల్లి శారద అభ్యర్థి గుర్తు ఉంగరం



మైపాల్ రెడి గ్రామ పెద్దలు



కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థి కొత్త పల్లి శారద



## ఎన్నికల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):జిల్లాలో జరగబోయే మొదటి దశ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి మరియు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ...., పౌరులందరూ ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.జిల్లాలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లు, మరియు ట్రబుల్ మంగర్‌లందరినీ ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, లైసెన్స్ పొందిన తుపాకులు, ఇతర ఆయుధాలను పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేసుకునే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు, ప్రభుత్వ ఆస్తులకు, లేదా సాధారణ ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగించినా, భయభ్రాంతులకు గురిచేసినా, చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అంతేకాకుండా, ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో (%ూశీఎఱఖశ్రీ వీవసఱఖ%) తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, పోలింగ్ బూత్‌లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్‌లు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లడం లేదా వాటితో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించడం పూర్తిగా నిషేధం అని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.జిల్లాలోని ప్రజలు ఎటువంటి అనుమానాలు, ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీస్ అధికారులకు సంపూర్ణంగా సహకరించాలని ఆమె కోరారు.ఎక్కడైనా అలజడులు లేదా అవాంఛనీయ సంఘటనలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు లేదా కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని ఆమె కోరారు.



# సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం







కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 10): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కొందుర్గు మండలంలో గురువారం నిర్వహించే పంచాయితీ ఎన్నికలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని 22 గ్రామ పంచాయితీలను 10 రూట్లుగా విభజించారు. జోనల్ అధికారులు ముగ్గురు, రూట్ అధికారులుగా 22 మందిని నియమించారు. మండలంలో 19 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటిలో 156 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.



ఇద్దరు ఏసీపిలు, ముగ్గురు సీఐలు, 18 మంది ఎస్సైలు, ఎస్‌వోటి టీం 10 మంది, స్పెషల్ పార్టీ 35 సిబ్బందితో మొత్తం 245 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. 202 మంది పివోలు, మరో 202 మంది ఏపివోలు ఎన్నికల విధులను నిర్వహిస్తున్నారు. పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు 11 బస్సులను ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం వరకు పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. కొందుర్గు మండలంలో 22 గ్రామ పంచాయితీలను గాను పాత ఆగిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, చెర్కుపల్లి గ్రామాలు ఏకగ్రీవం కావడంతో, మిగిలిన 19 గ్రామ పంచాయితీల్లో ఎన్నికలను నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని రెండు రెండు పోలింగ్ స్టేషన్లలో, మండల పరిధిలోని ఆగిర్యాలలోని రెండు పోలింగ్ స్టేషన్లలో, పర్వతాపూర్‌లోని రెండు పోలింగ్ స్టేషన్లలో, శ్రీరంగాపూర్, రేగడి చిల్కమర్రి గ్రామాల్లోని ఒక్కో పోలింగ్ స్టేషన్లలో, టేకుపల్లిలోని మూడు పోలింగ్‌స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్‌ను నిర్వహిస్తారు. అనంతరం రెండు గంటల నుంచి కౌంటింగ్‌ను ప్రారంభించి, ఫలితాలను వెల్లడిస్తారు.



## పంచాయతి ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రతగా వ్యవహరించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 10): తొలి విడుత గ్రామ పంచాయతి ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రతగా వ్యవహరించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో డిస్ట్రిబూషన్ సెంటర్‌లతో పాటు నేడు (గురువారం) జరుగనున్న తొలి విడుత గ్రామ పంచాయతి ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి , ఎలక్షన్ మెటీరియన్‌ను చెక్ చేశారు. ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల పాటు విద్యుత్ ఉండేల చుడాలన్నారు.సిబ్బంది రాకపోకలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలన్నారు. ఏమైన లోపాలు కనిపిస్తే వెంటనే తెలియచేయాలన్నారు. తాగునీరు, లైటింగ్ , పార్కింగ్ ప్రదేశాలు,వచ్చి పోయోదారులల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చుడాలన్నారు.రూట్ల వారిగ బస్సులు బయలు దేరే విదంగా జిల్లా కలెక్టర్ దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ప్రత్యేకాధికారులు పాల్గోన్నారు.

# చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షులు అనిల్ విలేఖరుల సమావేశం...



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): మణికొండ చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఆద్వర్యంలో మంగళవారం విలేఖరల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సిని వర్కర్స్ కో అపరేటివ్ హౌసింగ్ సోసైటి లిమిటెడ్ డా. ఎమ్ ప్రభాకర్‌రెడ్డి కాలనీ డిసెంబర్ 10, 2020లో 5 సంవత్సరాల క్రితం ఎన్నో వడిదుడుకులు మధ్య మేము క మిటి సభ్యులుగా గెలుపోందాం అన్నారు. 67 ఎకరాల చిత్రపురి కాలనీలో 4500 కుటుంబాలు ఉన్నాయని సోసైటి సుమారు 135 కోట్ల లోటు బడ్జెట్‌లో ఉందని అన్నారు. మెము 111 కోట్లు అడ్వాన్సు ఇవ్వడం జరిగింది. బ్యాంకులో ఉన్న అప్పు తీర్చడం కోసం మెము చెదలవాడ శ్రీనివాస్ రాజేశ్ వద్ద కో అపరేట్ రూల్స్ ప్రకారం అప్పు తీసుకున్నామన్నారు. అనంతరం కాలనీలో మెము ఎంతో కష్టపడి డూప్లెక్స్ రో హైజ్‌ల మీద అమౌంట్ పెంచి పనులు పూర్తి చేశామని, 1500 వందల మందికి రిజిస్ట్రేషన్‌లు చేశామని, 2023లో రిజిస్ట్రేషన్ ఆగిపోయిన డబ్బులు తీసుకొని వచ్చి పనులు సమస్యలను పూర్తి చే శామని అన్నారు. జనరల్ బాడీ సర్వసభ్య సమావేశంలో ఎంత అప్పు ఉందో చెప్తున్నాము కాని కొంతమంది కావాలనే జనరల్ బాడీ మీటింగ్‌ని కోర్టు కి వెళ్లి అడ్డుకున్నారన్నారు. కమిటి సభ్యులు ఏదైనా తప్పు చేసి ఉంటే ఎవిడెన్స్ ఇవ్వమని అడిగామన్నారు. కమిటీలు ఏ తప్పులు చేసిందో చెప్పాలని 90 శాతం నిజమైన సిని కార్మికులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేశామని, 336 రిజిస్ట్రేషన్‌లు డబుల్ రిజిస్ట్రేషన్‌లు చే శామని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సిని కార్మికులు కాని వారికి ప్లాట్ తీసివేసి ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగిందన్నారు. కొంతమంది ఎలా ఇస్తారని ప్రశ్నించడం జరిగింది. ఠాగూర్ అనే వ్యక్తి రో హౌస్ కి కట్టారు. వ్యక్తిగతంగా కూడా దూషణలు చేస్తున్నారు. చిత్రపురి కాలనీలో ఎవరు అభివృద్ధి చేస్తారో వారినే ఎన్నుకోవాలని అన్నారు. మా ప్యానల్‌ని గెలిపిస్తే 400 కోట్ల ప్రాజెక్ట్ కంప్లీట్ చేస్తామని చెదలవాడ అప్పు తీర్చాలి అంటే 400 కోట్ల ప్రాజెక్టు కంప్లీట్ చేస్తేనే తీర్చగలమని అన్నారు. ఇంత అభివృద్ధి చేసినా నా మీద 16 ఎఫ్ ఐ ఆర్‌లు అయ్యాయని అన్నారు. చెదలవాడ శ్రీనివాస్ రాజేష్‌కి 80 కోట్ల రిఫండ్ ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పిఎస్‌ఎన్ దొర, కమిటి మెంబర్స్‌టి. లలిత, కొంగర రామక్రిష్ణ ప్రసాద్, అలహారి, బత్తుల రఘు, వేణు గోపాలరావు, డి. రమేష్‌బాబు, అనిత నిమ్మగడ్డ తదితరులు పాల్గొన్నారు.

### మద్దినేని రమేష్ మాట్లాడుతూ....



600 రూపాయల జీతం చేసిన అనిల్‌కి 200 కోట్లు ఎలా వచ్చాయని మద్దినేని రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రపురి కాలనీ ప్రెస్‌మీట్ ఎన్నికల కోసం పెట్టినట్లు ఉంది కాని నీతి నిజాయితీ కోసం పెట్టినట్లు ఉందా అని విమర్శించారు. అనిల్ ఆఫీస్ బాయ్‌గా వచ్చి అన్ని అవకతవకలు చేస్తూ వర్ణించలేనంత ఎత్తుకు ఎదిరి అన్యాయంగా సంపాదించారని అన్నారు. ఇష్టానుసారంగా వ్యవ హరించడంతో 22 కే సులు నమోదు అయ్యాయని అతను 16కేసులు అని తప్పుడు నివేదిక ఇచ్చాని అన్నారు. ఉద్యమ కారుల సభ్యత్వం తిసేస్తూ నీ ఇష్టానుసారంగా చేస్తావా అంటూ ఘాటూ విమర్శలు విమర్శించిన హైకోర్టు 11 మందికి ఇల్లులు ఇవ్వమన్నా ఇవ్వకుండా దాటవేస్తున్న అనిల్‌కుమార్ 116 కోట్లు అనిల్ తోటి నష్టం వచ్చిందంటూ విమర్శించారు.

# పెద్దేముల్‌లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం...

● మండలాన్ని అభివృద్ధి పరుచుకుందాం.. ● పెద్దేముల్ మండల నాయకులు



నారాయణరెడ్డి కోటపల్లి
ఏఎంసీ వైస్ చైర్మన్



జితేందర్‌రెడ్డి తాండూరు
ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్



జిల్లా యువ నాయకుడు
రుద్రారం మహిపాల్‌రెడ్డి



మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్
ప్రసిడెంట్ ప్రవీన్ కుమార్



పెద్దేముల్‌లో ప్రచారం చేసిన కాంగెర్స్ నాయకులు



మంబాపూర్‌లో ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 10)॥**
పెద్దేముల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లను భారీ మెజార్టీతో గెలపించుకుందామని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, జిల్లా యువ నాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్‌తో పాటు పలువురు నాయకులు తెలియచేశారు. బుదవారం పెద్దేముల్ మండల పలు గ్రామాల నాయకులతో గ్రామాలల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలపించు కోవాలన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికార పార్టీకి గెలపిస్తే గ్రామాలకు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయడంతో పాటు గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. గత పదేళ్ల పాలనలో జరుగని అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు కేవలం రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ముఖ్య మంత్రి చేసి చూయించడం జరిగిందన్నారు. ప్రత్యేక నిధులతో గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. అంతేగాకుండా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం , వడ్డీ లేని రుణాలు,వంట గ్యాస్ పై సబ్సిడి, రైతులకు రుణమాఫీతో పాటు పలు పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

## మీ అమూల్యమైన ఓటు పటోళ్ల విజయకుమార్‌కు వేసి భారీ మెజార్టీతో ...

# కత్తెర గుర్తును గెలపిద్దాం...

జనగాం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుచుకుందాం...



పెద్దేముల్ మండల జనగాం గ్రామంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి కొత్తపల్లి శారద



కత్తెర గుర్తుకు ఓటు వేయాలని చెబుతున్న ఓటర్లు




కత్తెర గుర్తు స్టిక్కర్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 10)॥**
తమ అమూల్య మైన ఓటు పటోళ్ల విజయకుమార్‌కు ఓటు వేసి, పెద్దేముల్ మండల జనగాం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పటోళ్ల విజయ కుమార్ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని గ్రామ ప్రజలు కోరారు. బుదవారం పెద్దేముల్ మండలంలోని జనగాం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పటోళ్ల విజయకుమార్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కార్యకర్తలతో కలసి గడప గడపన తిరుగుతు ,ఇంటింట ప్రచారం చేసి పటోళ్ల విజయకుమార్‌కు ఓటు వేసి మండలంలోనే భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. పటోళ్ల విజయకుమార్‌కు గెలపిస్తే అన్ని విధాల అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. గ్రామంలో అందరితో కలసి ఉండే వ్యక్తి అని,సమాజంలో అన్ని విషయాలు తెలియడం తో పాటు గ్రామంలో అందరితో కలసి మెలసి సన్నితంగా ఉండే వారన్నారు, ఆ లాంటి కుటుంబకు ఓటు వేసి గ్రామంను మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకో వచ్చని పలువురు తెలియచేశారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకోచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని పటోళ్ల విజయకుమార్ తెలియచేశారు. గ్రామ ప్రజల సహకారం ఉంటే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో పాటు ప్రభుత్వం నుండి వచ్చె ప్రతి పథకాన్ని జనగాం గ్రామ ప్రజలకు అందేల చుస్తానని పటోళ్ల విజయకుమార్ ఓటర్లకు తెలియచేశారు. మీ ఒక్క ఓటు ఎంతో అమూల్యమైందని వృధా కాకుండా తమకు ఓటు వేసి భారీ ఎమెజార్టీతో గెలపించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల ఆశిష్యులు తప్పకుండా ఉండాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో విధిలైట్లతో పాటు సీసీ రోడ్లు, తాగునీటి సమస్య రాకుండ చుసుకోవచ్చన్నారు. సర్పంచ్ అభ్యర్థి పటోళ్ల విజయకుమార్‌తో పాటు పంచాయతి వార్డులను పెద్ద మెజార్టీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.



జనగాం సర్పంచ్ అభ్యర్థి
పట్లోళ్ల విజయకుమార్

## తొలి విడుత పోలింగ్‌కు సిద్దం...

● సమస్యాత్మక గ్రామాలల్లో కట్టుదిట్టం
● మండలంలో 33 గ్రామ పంచాయతీలకు పోలింగ్
● ఐదు గ్రామ పంచాయతీలు ఏక గ్రీవం



పోలింగ్ కేంద్రలకు తరలుతున్న ఎన్నికల అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 10)॥**
నేడు(గురువారం)నాడు జరుగు తొలి విడుత పంచాయతి ఎన్నికలకు పెద్దేముల్ మండల ఎన్నికల అధికారులు బుదవారం అన్ని విధాల ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయా గ్రామాల పంచాయతీలల్లోని పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని సిద్దం చేసి జోన్ అధికారుల ద్వార గ్రామాలకు బస్సుల ద్వార తరలించారు. మండలంలోని మొత్తం 38 గ్రామ పంచాయతీలు ఉండగా అందుల్లో ఆత్కూర్, చైతన్యనగర్, రుద్రారం, దుగ్గాపూర్, సిద్దన్న మడుగుతండా పంచాయతీలకు ఏక గ్రీవం కాగ, మిగిలిన 33 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నట్లు అధికారులు తెలియచేశారు. సమస్యాత్మక గ్రామాలల్లో పోలీసులు గట్టి ఏర్పాట్లు చేశారు.





ఏర్పాటు చేసిన బస్సులు

సూర్య
10
గురువారం
11 డిసెంబర్ 2025

# దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 10) ః కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి తల్లి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి అత్త బండారి భారతమ్మ దశదినకర్మకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలి.. కాలనీవాసుల డిమాండ్

## "ప్రాంతం కోసం పార్టీలకు అతీతంగా పోరాడుదాం : అందెల శ్రీరాములు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను చార్మినార్ సౌత్ జోన్‌లో విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ 9వ డివిజన్‌లో మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశం జరిగింది. మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ప్రధాన అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు.విలీనం అన్యాయం..బడంగ్‌పేట్‌కు ప్రత్యేక జోన్ హోదా కావాలి కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారన్నారు.

విలీన నిర్ణయం తమ ప్రాంత అభివృద్ధికి అడ్డంకి అవుతుందని భావించిన కాలనీవాసులు, ప్రత్యేక జోన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని శ్రీరాములుని కోరారు.

విలీనానికి వ్యతిరేకంగా భారీగా సంతకాలు సేకరించి, వాటిని కార్పొరేటర్‌కు అందజేశారు.ప్రాంత రక్షణ కోసం సమిష్టిగా నిలబడుదాం.. శ్రీరాములు అన్నారు.ఇది పార్టీల విషయం కాదు%ొ% మన ప్రాంత హక్కుల విషయం. ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకే సమీక్షా సమావేశం నిర్వహించాం. బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.ప్రజా మద్దతుతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యెల్చల భాస్కర్ రెడ్డి, సహకార బ్యాంక్ డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మర్రి అంజిరెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జ్ నిమ్మల రవికాంత్ గౌడ్, నాయకులు నర్సింగ్ యాదవ్, యాతం వెంకటేష్ యాదవ్‌తో పాటు వివిధ కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కాలనీవాసులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లార్డ్స్ విద్యార్థులు

## - "2025లో లార్డ్స్ విద్యార్థుల దుమ్మురేపుడు - "గోల్డ్ 20ం, సిల్వర్ 30, బ్రౌన్స్ 40 మెడల్స్.. బడంగ్‌పేట్ లార్డ్స్ స్కూల్ మెరిసిన ప్రతిభ"

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10):తెలంగాణలో నిర్వహించిన ఇన్స్‌కో కరాటే ఛాంపియన్ లీగ్ 2025 %-% స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్‌లో బడంగ్‌పేట్ లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల వరద పారించారు. ఇండియన్ షోటో ఖాన్ కరాటే-దూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు లార్డ్స్ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై తమ సమర్థతను చాటుకున్నారు.మెడల్స్‌పై లార్డ్స్ విద్యార్థుల ఏకపక్ష ఆధిపత్యం చాటారు.

ఈ ఛాంపియన్‌షిప్‌లో,20 మందికి పైగా గోల్డ్ మెడల్స్,30 మంది సిల్వర్,40 మంది బ్రౌన్స్ మెడల్స్ సాధించి,లార్డ్స్ విద్యార్థులు సమష్టిగా విజయకేతనం ఎగురవేశారు.విద్యార్థుల ఈ విజయం పాఠశాల తరపున ఎంతో గర్వకారణంగా నిలిచిందిని అన్నారు.లార్డ్స్ పేరును వెలుగులో నిలిపిన విజయం.ఈ సందర్భంలో పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బైర్ల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ..ఈ విజయం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది, అని కరాటే విద్యా పరంగానే కాక, ప్రతిరోజు జీవితంలో ముఖ్యంగా బాలికల భద్రతకు ఎంతో ఉపయోగకరమైన నైపుణ్యం అన్నారు.విద్యార్థులకు



శారీరక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంచే కళ కరాటే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోడైరెక్టర్ సిద్దాల శ్రీలత,డీన్ సంతోష్, ప్రిన్సిపాల్ రామిడీ సంతోష్,ఇన్‌చార్జ్ రేఖా సాగర్,విద్యార్థులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.లార్డ్స్ విద్యార్థుల ఈ ప్రదర్శన రాష్ట్రస్థాయి పోటీల్లో మరోసారి వారి ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.

## చౌదరి గూడెం మండల కేంద్రంలో ఊపందుకున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని శ్వేత చంద్రబాబు గౌడ్ ప్రచార హోరు

-ఉంగురం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్వేత చంద్రబాబు గౌడ్ కోరారు




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:6): చౌదరి గూడెం మండల కేంద్రము లో సర్పంచ్ గా బలపర్చిన అభ్యర్థి బొడంపటి శ్వేత చంద్రబాబు గౌడ్ శనివారం నాడు చౌదరి గూడెం లో మైనారిటీ, అన్ని వర్గాల ఓటర్ల మరియు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామములో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్వేత చంద్రబాబు గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన ప్రభుత్వ ము గ్రామములో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అమే తెలిపారు. మన స్థానిక ఎమ్మెల్యే శంకరన్న చొరవతో చౌదరి గూడెం లో ఏ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ఆయన సూచించారు అని ఆమె తెలిపారు. మీ గ్రామానికి అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అని ఆమె తెలిపారు. గ్రామములోని అన్నివర్గాల ప్రజలు అందరు కలిసి కట్టుగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో నన్ను గెలిపించాలని అమే కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన జాతీయ సదస్సు

-పలువురు ప్రముఖులు హాజరు




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 10) ః చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే సంయుక్త రాజ్య సమితి ఎస్‌డీజీ-16 శాంతి,న్యాయ, బలమైన సంస్థలపై జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ప్రధాన అతిథిగా ప్రొ.ఆర్.లింబాద్రి, ప్రధాన ఉపన్యాసకులు సత్యనారాయణ సాహు హాజరై పలు సందేశాలు అందించారు. ఈసందర్భంగా ప్రొ.ఆర్.లింబాద్రి మాట్లాడుతూ.... నీతివంతమైన నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, బలమైన సంస్థల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఆత్మ,శాంతి, కరుణ ఎంతో ముఖ్యమని వివరించారు.ప్రధాన ఉపన్యాసకులు సత్యనారాయణ సాహు మాట్లాడుతూ.... శాంతి, న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు. నైతిక పరిపాలనపై అవగాహన కల్పించారు. శాంతి, న్యాయం, సమగ్రత, అహింసా, పర్యావరణ రక్షణ, డీకార్బనైజేషన్, వైవిద్యానికి గౌరవం, లింగ సమానత్వంపై అవగాహన కల్పించారు. ఈసదస్సులో తెలంగాణ ఉన్నత విద్యమండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి, విశిష్ట అతిథులు ప్రొ.ఎం.రాములు, ప్రొ.ముత్యంరెడ్డి, డా.సురేందర్‌రెడ్డి, డా.బి.నాగేశ్వర్‌రావు, అయ్యవర శ్రీనివాస్, డా.షాజహాన్ సిద్ధిఖీ, ఎం.గంగాధర్, డా.అలీంఖాన్ ఫలాకీ, రావుట్ల నర్సయ్య, కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత, సదస్సు కన్వీనర్ డా.మహ్మద్ అబ్దుల్ మాలిక్ తదితరులు ఉన్నారు.

# కుమ్మెర గ్రామాభివృద్దే నా లక్ష్యం

-ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి -సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 10) ః గ్రామస్తులు ఆదరించి దీవించి గెలిపించాలని కుమ్మెర గ్రామ సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్ తెలిపారు. మీ ఓటుతో ఆదరించి దీవిస్తే కుమ్మెర గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు హామీల వరాలు కురిపిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కుమ్మెర గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు నన్ను ఆశీర్వాదించి గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలోని సమస్యలను పరిష్కరించి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను తెలుసుకుని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతానని తెలిపారు.వృద్ధులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇప్పిస్తానని తెలిపారు. గ్రామంలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి లైట్లు తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల పక్షానా నిలబడుతానని చెప్పారు. ప్రజాసమస్యల పరిష్కారమే నా లక్ష్యమన్నారు. ప్రజలకు రావాల్సిన ప్రతి పథకాన్ని అందించేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

# మీ ఇంటి బిడ్డగా దీవించండి

-బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి -సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్





చేవెళ్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) ః బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతానని గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం కుమ్మెర గ్రామంలో మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. జన్మనిచ్చిన ఊరుకు సేవ చేయాలనే సంకల్పంతో మరోసారి సర్పంచ్‌గా పోటీ చేస్తున్నానని, గ్రామ ప్రజలు ఆశీర్వాదించి దీవించి సర్పంచ్‌గా గెలిపించాలని వేడుకున్నారు. నా గ్రామ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. నావంతు బాధ్యతగా నీతి, న్యాయం, ధర్మం కోసం కట్టుబడి ఉంటానని, కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడుతానని చెప్పారు. గతంలో తాను 5ఏళ్లు సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి కృషి చేశానని, అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇస్తే ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని మీరు ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ కోసం పనిచేస్తానని చెప్పారు. మన గ్రామానికి సేవ చేయాలనే పరితపిస్తూ అభివృద్ధి, సంక్షేమం నా నినాదమన్నారు. గ్రామంలో అందరిని కలుపుకుని పనిచేస్తానని, మీ ఇంటి బిడ్డగా దీవించాలని, ఓటుతో నాకు మద్దతు తెలిపి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శ్రీనివాస్ ప్రచారంలో జోరు పెంచడంతో గొల్లపల్లి, ధర్మసాగర్ ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు.

## టాటా హిటాచీ 'రిలైబుల్ ఆరెంజ్' శక్తి ఆవిష్కరణ

జూబ్లిహిల్స్, మేజర్ న్యూస్: భారత్‌లో ప్రముఖ నిర్మాణ యంత్రాల తయారీదారులలో ఒకరైన టాటా హిటాచీ, సౌత్ ఏషియాలో అత్యంత పెద్ద కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఎగ్జిబిషన్ అయిన ఎక్స్కాన్ 2025లో, "రిలైబుల్ ఆరెంజ్" థీమ్‌తో తన ప్యావిలియన్‌ను అధికారికంగా ప్రారంభించింది.హిటాచీ కన్‌స్ట్రక్షన్ మెషినరీ, జపాన్‌కు చెందిన రెప్రెజెంటేటివ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సి ఓ ఓ మసపుమి సెంజాకి ఎక్స్కాన్ 2025లో టాటా హిటాచీ ప్యావిలియన్‌ను ప్రారంభించారు. ఆయన హాజరు, భారత మౌలిక సదుపాయాల వృద్ధి కథపై పునరంకితభావాన్ని సూచించడమే కాకుండా, 4 దశాబ్దాలకు పైగా టాటా హిటాచీకి హెచ్ సి ఏం అందిస్తున్న మద్దతును కూడా గుర్తుచేసింది. అలాగే భారతదేశం, హిటాచీ కన్‌స్ట్రక్షన్ మెషినరీ జపాన్ గ్లోబల్ గ్రోత్ స్ట్రాటజీలో కీలక పాత్రను పోషిస్తున్నదని కూడా ఇది సూచించింది. టాటా హిటాచీ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సింగ్ మాట్లాడుతూ,"మా కస్టమర్-సెంట్రిక్ తత్వం, మా సిబ్బంది, మా ప్రక్రియలు 60ఏళ్లకు పైగా ప్రయాణంలో మాకు బలమయ్యాయి. ఇవే భారతదేశంలో అతిపెద్ద కస్టమర్-ఫేసింగ్ నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని నిర్మించడానికి మాకు సహాయపడ్డాయి." అని చెప్పారు. ఎక్స్కాన్ 2025లో పాల్గొనడం గురించి సింగ్ మాట్లాడుతూ "ఎక్స్కాన్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ పరిశ్రమకు అత్యంత ముఖ్యమైన వేదికగా నిలిచింది.

# మండలంలో పలు గ్రామాలలో ఓటరుకు ప్రలోభాలు...



- ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు భేకారతు
- రోడ్లపైనే ఇష్టానుసారం అభ్యర్థుల ఫ్లెక్సీ కటౌట్లు
- గ్రామాలలో టెంట్లు వేసి ఓటర్లకు దావతులు ఇస్తున్న వైనం
- ఇష్టానుసారం మందు, డబ్బు పంపిణీ
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) శంకర్పల్లి మండలంలో పలు గ్రామాలలో ఓటర్లను ప్రలోభ పెడుతూ అభ్యర్థులు ఇష్టానుసారం మందు మరియు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు భేకారతు చేస్తూ రోడ్లపై ఇష్టానుసారం పెద్దపెద్ద కటౌట్లు వేస్తూన్నారు. ప్రభుత్వం అభ్యర్థులకు నిర్ణయించిన ఖర్చు కంటే కోట్ల రూపాయలలో ఖర్చులు పెడుతున్న, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని గ్రామాలలో పగలు మరియు రాత్రి పూట మందు మరియు డబ్బులను పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు. కొన్ని గ్రామాలలో ఓటుకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో ఇప్పటికే సంక్రాంతి పండుగను తలపించిన విధంగా ఓటర్లకు దావతులు ఇస్తూ వారి వైపు తిప్పుకుంటున్నారు. గ్రామాలలో ఇంత పెద్ద ఎత్తున డబ్బు మరియు మద్యం పంపిణీ అవుతున్న ఎలక్షన్ కమిషన్ మరియు సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. అప్పుడప్పుడు ఎక్కడో ఒకచోట మద్యం పట్టుకొన్న సంఘటనలు మినహా ఇంత పెద్ద మొత్తంలో గ్రామాలలో పంపిణీ అవుతున్న అధికారులు ఎందుకు పట్టిం చు కోవడం లేదు అని గ్రామాలలో గుసగుసలు వినబడు తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఓటర్లను ప్రలోభ పెడుతున్న వారిపై చర్యలు తీసుకో వాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## హైదరాబాదు మరో మెగా క్రీడా సంబరానికి సిద్ధం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరం మరో ప్రతిష్ఠాత్మక జాతీయ క్రీడా ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. 48 సంవత్సరాల విరామం తర్వాత 45వ ఎన్ టి పి సి సీనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్%-%2025 ఈ నెల 11 నుంచి 18 వరకు బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా ఆర్చరీ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ పోటీలు హైదరాబాద్ క్రీడా ఖ్యాతిని మరోసారి చాటనున్నాయి. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు టి. రాజు, ప్రధాన కార్యదర్శి పి. అరవింద్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇంత భారీ స్థాయి జాతీయ ఆర్చరీ పోటీలు హైదరాబాద్‌లో జరగడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఒలింపిక్ పతకాల దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న కృషిలో ఆర్చరీ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 43 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మొత్తం 971 మంది పురుషులు, మహిళా ఆర్చర్లు పాల్గొననున్నారు. రీకర్వ్, కంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీపడటం ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. విలేకరుల సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అశ్విన్‌రావ్, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పుట్టా శంకరయ్య, కాంపిటీషన్ డైరెక్టర్ పైయా బి. వార్ నోంగబ్రీ, జ్యూరీ సభ్యుడు డాక్టర్ జోరీస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఛాంపియన్‌షిప్ మాత్రమే కాకుండా భారత ఆర్చరీ చరిత్రలో ఓ మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. కొత్త ప్రతిభను వెలికితీయడం, గ్రామీణ-గిరిజన యువతను ప్రోత్సహించడం, 2028 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకొని శక్తివంతమైన భారత జట్టును నిర్మించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ప్రాచీన యోధ సంప్రదాయాల నుంచే పుట్టిన భారత ఆర్చరీ, 1973లో ఢిల్లీలో తొలి సీనియర్ నేషనల్స్‌తో ఆధునిక క్రీడారూపం దాల్చింది. 1980ల తర్వాత భారత ఆర్చర్లు అంతర్జాతీయ వేదికలపై సత్తాచాటుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారు. 2028 ఒలింపిక్స్‌లో కంపౌండ్ ఆర్చరీ చేరికతో భారత క్రీడాకారులకు కొత్త అవకాశాలు మెండుగా లభించనున్నాయి. లింబా రామ్, దోలా బెనర్జీ, దీపికా కుమారి, తరుణ్‌దీప్ రాయ్ లాంటి లెజెండ్స్ అందించిన గౌరవాన్ని కొనసాగిస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ఒలింపియన్లు బొమ్మదేవర ధీరజ్, వి. ప్రణీతతో పాటు ప్రపంచ స్థాయి ఛాంపియన్లు జ్యోతి సురేఖ లాంటి క్రీడాకారులు దేశానికి కీర్తి తెచ్చారు. ఖమ్మం జిల్లాను కేంద్రంగా చేసుకుని ఎన్నో అంతర్జాతీయ స్థాయి ఆర్చర్లు వెలుగులోకి రావడం ఈ క్రీడకు రాష్ట్రంలో ఉన్న బలమైన పునాదిని ప్రతిబింబిస్తోంది. మొత్తంగా, హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ క్రీడాభిమానులకు కన్నుల పండుగగా మారడమే కాకుండా, భారత ఆర్చరీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయనుందని క్రీడావర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతా..

- నాయకుడిగా కాకుండా.... గ్రామానికి సేవకుడిగా పని చేస్తాం
- శేరిగూడలో ఇంటింటి ప్రచారంలో మైలారం గంగాభవాని సత్యనారాయణకు ప్రజల మద్దతు
- బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు వినతి





శంకరపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) సర్పంచ్ గా అవకాశం ఇస్తే శేరిగూడ గ్రామాన్ని మండలంలోని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని శేరిగూడ సర్పంచ్ అభ్యర్థి గంగాభవాని సత్యనారాయణ అన్నారు. బుధవారం రోజున ఆయన ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఓటర్ని కలుస్తూ తాను గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ, తిరిగి తనకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తన కుటుంబం గత పది సంవత్సరాల నుండి గ్రామానికి సేవ చేస్తున్నామని, గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడూ తాము ముందు ఉంటామని ఓటర్లకు వివరిస్తున్నారు. తిరిగి తమ కుటుంబానికి సర్పంచ్గా అవకాశం ఇస్తే గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గతంలో సర్పంచ్ తమకు ఆశీర్వదించి ఎలా అవకాశమిచ్చారో, తిరిగి తమకు మళ్లీ అవకాశం ఇవ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. తమ ప్రచారంలో ఓటర్లు తమకు ఇంత పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాను గ్రామానికి గతంలో చేసిన అభివృద్ధి పనులే తమకు తిరిగి అవకాశం ప్రజలు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలు నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేశామని, తిరిగి అవకాశం వస్తే మరిన్ని నిధులు తెచ్చి గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని అన్నారు. తమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.

## సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు - "ప్రత్యేక తెలంగాణ కోసం చేసిన త్యాగాలను గుర్తుచేసిన చల్లా నరసింహా రెడ్డి"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): మీర్ పేట్ చౌరస్తాలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మార్గదర్శకురాలుగా నిలిచిన సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్ పేట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సేల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టీ యు ఎఫ్ ఐ డి సీ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి, మాజీ మేయర్, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జిల్లా చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి లతోపాటు పలువురు నేతలు హాజరై, కేక్ కట్ చేసి కార్యకర్తలకు సోనియాగాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆధితులు మాట్లాడుతూ..1200 మంది అమరవీరుల త్యాగాలు, వేలాది మంది ఉద్యమకారుల పోరాటాన్ని గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. ఈ ఋణం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు, అని చల్లా నరసింహా రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు అమరవీరులను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయడం విచారకరమని, అందుకే ప్రజలు వారిని గద్దె దింపారన్నారు.అసెంబ్లీలో తాజాగా ప్రమాణస్వీకారం చేసిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో అమరవీరులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పద్మా రెడ్డితో పాటు పార్టీలోని పలువురు కీలక నాయకులు, మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, ప్రజాప్రతినిధులు గజ్జల రామచందర్, బైగళ్ల బాలమణి, సిద్దాల దశరథ, ప్రజలు, కార్యకర్తలు సంతోష్, ఆనంద్, జి. నరసింహ, సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర చారి, సురేష్, సీనియర్ కార్యకర్తలు ఉత్సాహంగా హాజరైన తదితరులు ఉన్నారు.



## తుంపల్లిలో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..

▶▶ తుంపల్లి సర్పంచ్ అభ్యర్థి బోయ రామచంద్రయ్య. ▶▶ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బోయ రామచంద్రయ్య ఒక్కసారి ఆశీర్వదించండి.. ▶▶ ఎమ్మెల్యే శంకరన్న అండదండలతో గ్రామాభివృద్ధి చేస్తానని హామీ...

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:10): మండల పరిధిలోని తుం పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బోయ రామచంద్రయ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. సర్పంచ్ అభ్యర్థి రామచంద్రయ్య మాట్లాడుతూ మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ అండదండలతో గ్రామాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మరి యు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని వర్గాల కు సమ న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మీర్‌పేట్..జిల్లెలగూడలో విజయ్ దివస్ వేడుకలు

▶▶ "అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాల ప్రతిమలకు పాలాభిషేకం" ▶▶ "సబితా ఇంద్రారెడ్డి కాషాయ వ్యాఖ్యలకు ప్రతిస్పందన"

▶▶ "రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష కేసీఆర్"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): మీర్ పేట్..జిల్లెలగూడ ప్రాంతం విజయ్ దివస్ సందడి మధ్య కళకళలాడింది. మహేశ్వర నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ్ దివస్, పలు ప్రతిమల కు పాలాభిషేకం నిర్వహించిన కార్యక్రమాలకు భారీగా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ విజయ్ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు చారిస్తూ, నివాళులర్పించారు. అక్కడి నుంచి పాదయాత్రగా చందన చెరువు సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకుని ఆ ప్రతిమ కు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గులాబీ బెలూన్లను గాల్లోకి వదిలిపెట్టి విజయ్ దివస్ ఆవేశాన్ని మరింత ఉధృతం చేశారు. డిసెంబర్ 9 చారిత్రాత్మక రోజు, అని కేసీఆర్ దీక్ష ఫలితమే తెలంగాణ ప్రకటన అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో 2009 డిసెంబర్ 9 ఒక మైలురాయి. కేసీఆర్ చేపట్టిన 11 రోజుల ఆమరణ దీక్ష ఫలితంగానే అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రకటన చేశారు. అందుకే ఆ రోజును తెలంగాణ ప్రజలు విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నారు, అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో కేసీఆర్ త్యాగాన్ని అవమానించేలా మాట్లాడటం దురదృష్టకరం, నిజాలు తెలుసుకోకుండానే వ్యాఖ్యలు చేయడం నాయకులకు తగదు, చిదంబరం స్వయంగా కేసీఆర్ కి ఫోన్ చేసి దీక్ష విరమించండి రాష్ట్ర ప్రకటన విడుదల కానుంది అని చెప్పిన తర్వాతే దీక్ష ముగిసింది అని గుర్తుచేశారు.ప్రజా హక్కులను పక్కదారి పట్టించే నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటోందిని,రాష్ట్ర ప్రస్తుత పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేస్తూ,"ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, రాష్ట్రాన్ని అస్థిరపరిచే విధానాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోంది, అని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఎంసి అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు, సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, తదితరులు కార్యకర్తలు సిద్ధల అంజయ్య, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ్ దివస్ వేడుకలను ఘన విజయవంతం చేశారు.



## పీర్జా పూర్‌లో సర్పంచ్ అభ్యర్థి ఎర్ర గొమ్ము నర్సింహులు ప్రచార హెూరు...

▶▶ ఎమ్మెల్యే శంకర్ బలపర్చిన అభ్యర్థి నర్సింహులు...

▶▶ ఆదరించండి నన్ను సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించండి..

▶▶ గ్రామాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(డిసెంబర్ 10): మండల పరిధిలోని పీర్జ పూర్ లో సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నర్సింహులు ను సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. సర్పంచ్ అభ్యర్థి నర్సింహులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేయలేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, మన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న చొరవతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నారు. మరియు గ్రామాన్ని ఓ మోడల్ గ్రామంగా చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేస్తూ యువత ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామములో ఉపాధి హామీ పథకం తో పాటు రాష్ట్ర పథకాల అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఒక్క సారి అవకాశం ఇవ్వండి నేను అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు.

# బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌ల పునర్విభజన అవసరం

-"ప్రస్తుతం డివిజన్లో ఓటర్ల అసమాన నిష్పత్తి.." -"ప్రస్తుత విభజన అన్యాయం- నాలుగు డివిజన్‌లుగా మార్చాలి : రామిడి రామిరెడ్డి"

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): కార్పొరేషన్ డివిజన్లో పునర్విభజన ఎంతో అవసరమని, ప్రస్తుత డివిజన్లో ఓటర్లు అసమాన నిష్పత్తి, నాదరుగుల్లో రెండు భాగాలుగా విభజించాలని రామిడి రామిరెడ్డి డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను జిహెచ్ఎంసి లో విలీనం చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న తాజా డివిజన్ కేటాయింపుపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటర్ల సంఖ్య, జనాభా సాంద్రత వంటి ముఖ్య అంశాలను విస్మరించి విభజన చేసినట్లు స్థానిక నాయకుడు రామిడి రామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు.

ప్రస్తుత డివిజన్లో ఓటర్ల అసమాన నిష్పత్తి నాదర్గుల్ డివిజన్ (57)..65,000 ఓటర్లు, బడంగ్‌పేట్ డివిజన్ (61)..40,000 ఓటర్లు,

బాలాపూర్ డివిజన్ (62)..30,000 ఓటర్లు ఒక్క నాదర్గుల్ డివిజన్‌కే 65 వేల మంది ఓటర్లు ఉండటం ప్రజలకు అన్యాయమని, ఏ ప్రమాణాలపై ఈ విభజన జరిగిందో అర్థంకానని రామిరెడ్డి సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు...? ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సమాన నిష్పత్తి తప్పనిసరి ఆయన అన్నారు. నాదర్గుల్ డివిజన్‌ను రెండు భాగాలుగా విభజించాలిని పేర్కొన్నారు. 57వ డివిజన్‌ను రెండు విడతలుగా చీల్చి జనాభా, ఓటర్ల భారాన్ని సమానంగా పంచాలని, బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను కనీసం నాలుగు డివిజన్లుగా పునర్విభజించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యపై తమ



వినతిపత్రాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి రామిరెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్ రెడ్డి, అర్జున్, వంగేటి లక్ష్మారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, భీమిడి జంగారెడ్డి, గుండు జి. రఘునందన్ చారి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, తుఫాన్ రెడ్డి, గుర్రం సాయికిరణ్ రెడ్డి, ముత్యం రెడ్డి, సత్తిరెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, సాంబశివ కుమార్ గౌడ్, మున్నా, అరవింద్ గౌడ్, పాండు, హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రా నగర్‌లో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి...

▶▶ ఇంద్రా నగర్ సర్పంచ్ అభ్యర్థి మహబూబ్

▶▶ గత ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా పనిచేశాను మళ్లీ అవకాశం ఇవ్వండి.

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:10): మండల పరిధిలోని ఇంద్రా నగర్ గ్రామ సర్పంచ్ గా బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మహబూబ్ బీ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు. గ్రామంలో అన్నివర్గాల ప్రజలు నన్ను ఆదరించి సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అమే కోరారు. బుధవారం నాడు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటి ప్రచారం చేసి నానని అమే తెలిపారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో ప్రీ-ప్రైమరీ "టాలెంట్ హంట్" సందడి

"చిన్నారుల అంతర్గత ప్రతిభ వెలిగించిన వేడుక"





బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): బడంగ్ పేట్‌లోని లార్డ్స్ ఒలింప యాడ్ స్కూల్ ప్రాంగణం శనివారం చిరునవ్వులతో, చిన్నారుల కళా విన్యాసాలతో సందడిగా మారింది. ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం నిర్వహించిన "టాలెంట్ హంట్" కార్యక్రమం ఉత్సాహపూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. చిన్నారుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీయడమే ఈ టాలెంట్ హంట్ ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు. టాలెంట్ హంట్ కార్యక్రమాలు పిల్లల్లో మానసిక ప్రగతిని పెంపొందించడమే కాకుండా, సృజనాత్మక ఆలోచనలకు దారితీస్తాయి. అభ్యాస పట్ల ఆసక్తి పెరుగడంతో పాటు, అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాన్ని కూడా అభివృద్ధి చేస్తాయి,అని వారు తెలిపారు. ఈ సందర్భంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు, పాటలు, కథలు, కళాకార్యక్రమాలు తల్లిదండ్రుల హర్షం పొందాయి. విద్యార్థుల తొలి ప్రతిభా ప్రదర్శనగా నిలిచిన ఈ టాలెంట్ హంట్, స్కూల్ నిర్వహణ సృజనాత్మక విద్యా విధానాన్ని మరోసారి చాటిచెప్పిందిని కొనియాడారు.

# జిహెచ్‌ఎంసి 300 వార్డుల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల

"ప్రజల సూచనలు, అభ్యంతరాలకు... 7 రోజుల గడువు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) 2025 ఎన్నికల నేపథ్యంలో, నగరాన్ని 300 వార్డులుగా పునర్విభజించే ప్రాథమిక నోటిఫికేషన్ (ఫారం %-%1) ను కమిషనర్ సరస్వతి అధికారికంగా విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్‌పై ప్రచురణ తేదీ నుంచి ఏడు రోజుల్లోపుగా పౌరులు తమ సూచనలు, అభ్యంతరాలు సమర్పించవచ్చుని కమిషనర్ వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నోటిఫికేషన్ ప్రదర్శన చేయాలన్నారు. ఎమ్మార్వో, ఆర్డిఓ, ఎండిఓ కార్యాలయాలు సహా సంబంధిత ప్రభుత్వ సంస్థల్లో ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రదర్శించేందుకు సూచనలు జారీ చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు సమర్పించుకునేలా తగు ఏర్పాట్లు చేయాలని కమిషనర్ సూచించారు. బడంగ్‌పేట్ జిహెచ్ఎంసి కార్యాలయంలో కూడ నోటిఫికేషన్ ప్రదర్శించారు. జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ కార్యాలయంలో కూడా ఫారం %-%1 నోటిఫికేషన్ విడుదల చేసి నోటీస్ బోర్డులో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఆధీకృత ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారిణి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 10): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని ఇర్విన్, అప్పారెడ్డిపల్లి గ్రామాల్లో ఉన్న ఆధీకృత ఎరువులు, పురుగుమందుల దుకాణాలను రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారిణి ఉష బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి, ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణాధికారులతో కలిసి ఆధీకృత ఫర్టిలైజ్ షాపులను తనిఖీ చేసి ఎరువుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డీలర్లు తాము విక్రయించిన ఎరువులు, నిల్వలను ఎప్పటికప్పుడు ఈ పాస్ లో నమోదుచేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని ఆధీకృత డీలర్‌షాపులను తనిఖీ చేసిన సమయంలో డిఏఓ, మండల వ్యవసాయాధికారిణిల వెంట ఆయా క్లస్టర్ల ఏఇఓలు రాజేష్‌నాయక్, ప్రియాంక, డీలర్లు రాజమోని జంగయ్యయాదవ్, మల్రెడ్డి, మహేష్, జహంగీర్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతి ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- ఏసిపి పర్యవేక్షణలో ఇద్దరు సి.ఐలు, 10మంది ఎస్.ఐలు, 200 మంది పోలీసులతో పాటు సాయుధ బలగాలతో భద్రత ఏర్పాట్లు
- మండలంలో సమస్యాత్మక గ్రామాలు నందిగామ, మొదల్లగూడ, మామిడిపల్లిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండ చర్యలు
- ప్రజలంతా నిర్భయంగా, శాంతియుత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలి
- వివరాలు వెల్లడించిన నందిగామ సి.ఐ ప్రసాద్





నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 10): తెలంగాణ 2వ సాధారణ ఎన్నికల తొలివిడతలో భాగంగా గురువారం జరిగే గ్రామపంచాయతి ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లుగావించినట్లు నందిగామ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించబడ్డ నందిగామ, మొదల్లగూడ, మామిడిపల్లిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండ ఒక ఏసిపి, ఇద్దరు సి.ఐలు, 10మంది ఎస్.ఐలు, 200 మంది పోలీసులతో పాటు 20 సాయుధ బలగాల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ మేరకు ఎన్నికల పోలింగ్ బందోబస్తుకు కేటాయించబడ్డ పోలీసులకు బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా సి.ఐ ప్రసాద్ మాట్లాడుతూ పోలీంగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ప్రచారం లేకుండ చూడాలని, అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఓటర్లను మభ్యపెట్టడం వంటి వి చేయకుండ చూడాలని, అదేవిధంగా పోలీంగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన గీతను దాటనీయరాదని పోలీసులకు సూచించారు. అదేవిధంగా పోలీంగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు, కాండువాలు, వాటర్ బాటిళ్ళు, ఇంకు బాటిళ్ళను ఎవరు తీసుకురాకుండ చూడాలని సి.ఐ ప్రసాద్ పేర్కొన్నారు. అంతేగాకుండ ఎన్నికల కోడ్ నేపధ్యంలో ఎలాంటి ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, ఎవ్వరిని కించపర్చేలా వ్యాఖ్యలు చేయడం, నినాదాలు చేసేవారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సి.ఐ వివరించారు. ఎన్నికల్లో పోటీచేస్తున్నవారు గెలిచినా, ఓడినా వివాదాలకు ఆస్కారం లేకుండ మండలంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు ముగిసేలా పోలీసుశాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని సి.ఐ ప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల బందోబస్తు విధులకు కేటాయించబడ్డ పోలీసులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆధరించి సర్పంచ్‌గా గెలిపించండి.. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

★ఇంటింటి ప్రచారంలో మాడ్గుల సర్పంచ్ అభ్యర్థినీ జెల్ల అంజమ్మయాదయ్యగౌడ్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 10): జాహితం గ్రామాభివృద్ధిని కాంక్షించి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి వచ్చిన తనను ప్రజలంతా ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే మాడ్గుల అభివృద్ధే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తానని మాడ్గుల బిఆర్‌ఎస్, బిజెపిల మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ జెల్ల అంజమ్మయాదయ్యగౌడ్ అన్నారు. గ్రామాభివృద్ధిని కాంక్షించి మహిళలు, యువత, బిఆర్‌ఎస్, బిజెపిలతో పాటు వివిధ సంఘాల నాయకుల మద్ధతుతో ఇంటింటి ప్రచారం చేస్తున్న తమను ప్రజలు ప్రేమతో ఆధరిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు మాడ్గుల గ్రామపంచాయతిలో బుధవారం వార్డుసభ్యులుగా బరిలో ఉంటున్న బిఆర్‌ఎస్, బిజెపి మద్ధతు అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులతో కలిసి సర్పంచ్ అభ్యర్థినీ జెల్ల అంజమ్మయాదయ్యగౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను సర్పంచ్‌గా గెలిపిస్తే చేపట్టే అభివృద్ధిని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యుల స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థులు పబ్బు శ్రీనివాస్‌గౌడ్, అన్నెపాక రేణుకమహేష్, జెల్ల అంజనేయులుగౌడ్, జోగు (ధార) అనూషవిష్ణు, ఈర్లపల్లి మధు, మద్దెల యాదయ్య, మద్దెల గణేష్, అంబల్ల మల్లమ్మలక్ష్మయ్య, ఎమ్మె శివలీల శేఖర్, ఎర్కలి కాటంగౌడ్ , జక్కుల మంజుల మల్లేష్, జక్కుల సత్యమ్మజంగయ్య, అన్నెపాక కుమార్, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నాగిల్ల సమగ్రాభివృద్ధి

- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు
- ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన యువతను అభినందించిన మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి



కాంగ్రెస్‌లో చేరుతున్నవారికి కాండువాలు కప్పి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 10):ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మాడ్గుల మండలం నాగిల్ల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత బొజ్జ నరేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నాగిల్ల గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధికి నోచుకుంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల యువకులు, నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు నాగిల్ల గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్‌తో పాటు బీసి సంఘానికి చెందిన గడెల అశోక్, మహేష్‌గౌడ్, గడెల రఘుపతి, రాఘవులు, గడెల రాజారాం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించినట్లు నరేందర్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ హాయంలో మారుమూల గ్రామాలకు మహర్ధశ చేకూరనున్నదని, గ్రామాలు, తాండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. నాగిల్ల గ్రామపంచాయతిలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్, వార్డుసభ్యులుగా బరిలో ఉన్న కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా అంకితభావంతో పనిచేస్తున్నట్లు మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి వివరించారు.



వివరాలు వెల్లడిస్తున్న నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి

## గంధం గూడ కుమ్మర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని గంధం గూడ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన క్యాలెండర్ ను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రావులకుల ప్రకాష్,కె. అశోక్, ఆర్. సత్యనారాయణ, ఆర్. శివకుమార్, కె. బాల్ రాజ్, కె. పెంటయ్య, ఎం. శ్రీకాంత్, ఆర్ సత్తయ్య ఆర్ కృష్ణ,కె. యాదయ్య, ఎం. బాలరాజ్, ఆర్. రాజు,కె.రమేష్,ఆర్. శేఖర్, కె, రాము,ఆర్. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిరేవుల కిటికీలు చెరువులో చేప పిల్లలు వదిలిన మత్స్యకారులు



గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) నార్సింగి సర్కిల్ పరిధిలోని మంచిరేవుల కిటికీలు చెరువులో ప్రభుత్వం అందించిన 30 వేల చేప పిల్లలను చెరువులోకి వదిలిన మత్స్యకారులు. ఈ మేరకు మత్స్యకారులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందించిన సహకారం కారణంగా తమకు ఈ సంవత్సరం చేతినిండా పని ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. వీటితోపాటు తమ సొసైటీకి ప్రభుత్వం తరఫు నుండి వచ్చే స్కీమ్స్ ని త్వరగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్, కిట్టు ముదిరాజ్, బాబా సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌కు ఏర్పాట్లు పూర్తి ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి






ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 10) : ఎన్నికల విధులు నిర్వహించె ఉద్యో గులు తమ ఓటు హక్కును వినియో గించు కునేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక బాక్సును ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. నేటి నుండి ఈనెల 13వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పించినట్లు ఆమె వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఆర్వో రమాదేవి స్వీకరిస్తారని సర్వీస్ ఓటర్లు, జవానులు, ఈ ప్రాంతంలో ఓటర్ అయ్యి ఉండి వేరే ప్రదేశంలో ఉద్యోగం చేసే వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ స్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును విని యోగించుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా మండలంలోని మేడిగడ్డ తాండాలోని పోలింగ్ స్టేషన్ నంబర్ల ప్రక్రియను ఆర్వో అనంతరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జగన్ తో కలిసి ఆమెపరిశీలించారు.